APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 95 | ఆగస్టు 26 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## కాపీరైట్ వివాదంలో సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఇళయరాజా..

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కాపీరైట్ వివాదంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాను స్వరపరిచిన ప్రముఖ గీతం 'ఎన్ ఇనియా పొన్ నిలవే'కు సంబంధించిన కాపీరైట్ విషయంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆయన ప్రత్యేక అనుమతి పిటిషన్ దాఖలు చేశారు. 'ఎన్ ఇనియా పొన్ నిలవే' పాటను మరో చిత్రంలో ఉపయోగించడంపై వివాదం మొదలైంది 'అఘాతీయా' చిత్రంలో ఈ పాటను కొత్తగా ఉపయోగించేందుకు ప్రయత్నించడంతో 'సారెగామా ఇండియా' అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వివాదంపై 2026 మేలో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఇళయరాజాకు పాటలోని సంగీత స్వరకల్పనపై హక్కు ఉన్నప్పటికీ, పాట సౌండ్ రికార్డింగ్, సాహిత్యంపై ఆయనకు కాపీరైట్ లేదని కోర్టు పేర్కొంది. సౌండ్ రికార్డింగ్‌కు సంబంధించిన హక్కులు చిత్ర నిర్మాత నుంచి సారెగామాకు బదిలీ అయ్యాయని, కాబట్టి సదరు సంస్థ అనుమతి లేకుండా మరో చిత్రంలో ఉపయోగించడం కుదరదని కోర్టు అభిప్రాయపడింది ఇళయరాజా వాదన ప్రకారం, తాను ఈ పాటకు సంగీతాన్ని సమకూర్చినందున సంగీత కూర్పుపై తన కాపీరైట్ కొనసాగుతుందని పేర్కొన్నారు

## ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులు.. '100 శాతం' లేబుల్ తొలగింపు

భారత ఆహార నియంత్రణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసుల నేపథ్యంలో పలు ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు తమ ఉత్పత్తుల లేబుల్స్‌కు సంబంధించి దిద్దుబాటు చర్యలకు దిగారు. కస్టమర్స్‌ను తప్పుదారి పట్టించే లేబుల్స్, ప్యాకేజింగ్‌ను పలు కంపెనీలు సవరించుకున్నాయని ఆహార నియంత్రణ సంస్థ మంగళవారం ఎక్స్ వేదికగా పేర్కొంది. ఆమ్వే ఇండియా, జుజా ఫుడ్స్, మోండెలెజ్ ఇండియా ఫుడ్స్, సేపియన్స్ ల్యాబ్స్ వంటి సంస్థలు దిద్దుబాటు చర్యలు తీసుకున్నాయని ఆహార నియంత్రణ సంస్థ తెలిపింది. ఓ ప్రొడక్ట్‌పై ఎనర్జీ డ్రింక్ అన్న పదాన్ని ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్ తొలగించిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రొడక్ట్ కెఫీనేటెడ్ ఉత్పత్తి అయినప్పటికీ గతంలో ఎనర్జీ డ్రింగ్ అన్న లేబుల్ ఉందని పేర్కొంది. ఎనర్జీ పదాన్ని తొలగించినట్టు ఆమ్వే కూడా ధ్రువీకరించింది. తదుపరి ప్రొడక్షన్ సైకిల్ నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని తెలిపింది. అంతేకాకుండా తమ కొబ్బరి నూనె ప్రొడక్ట్‌పై నుంచి '100 శాతం' అని రాసున్న లేబుల్‌ను కూడా ఆమ్వే తొలగించింది. మరో ఆహార సంస్థ జుజా ఫుడ్స్ కూడా తమ ఉత్పత్తులకు సంబంధించి ప్యూర్, నేచురల్, ట్రెడిషనల్, 100 శాతం రాగి, సులువుగా జీర్ణమయ్యే ఉత్పత్తి వంటి పదాలను లేబుల్స్ నుంచి తొలగిస్తున్నట్టు పేర్కొంది.

# వైసీపీకి వరుస షాకులు.. న్యాయ పోరాటాల్లో విఫలమవుతున్నారా? సుప్రీంలో తాజాగా ఎదురుదెబ్బ

న్యాయస్థానాల్లో బలమైన వాదనలు వినిపించడంలో వైసీపీ విఫలమవుతుందా? అన్న చర్చ ఆసక్తి రేపుతోంది. ఆ పార్టీ చేస్తున్న న్యాయపోరాటాల్లో ఎక్కువగా వ్యతిరేక తీర్పులే వస్తుండటం ఈ చర్చకు ఊతమిస్తోందని అంటున్నారు. వరుసగా కోర్టు కేసుల్లో ఎదురుదెబ్బలు తింటున్నా, వైసీపీ అధిష్టానం సమర్థవంతమైన వాదనలు వినిపించలేకపోతోందని వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి తాజాగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తున్నారు. తమ సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేశారని వైసీపీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. పిటిషన్ ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేయడంతోపాటు, ఏవైనా ఇబ్బందులు ఉంటే హైకోర్టుకు వెళ్లాలని జస్టిస్ దీపంకర్ దత్త, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం స్పష్టం చేసింది. సోషల్ మీడియా అకౌంట్లను రాష్ట్ర ప్రభుత్వమే సస్పెండ్ చేయించిందనే వైసీపీ వాదనలను వినేందుకు కూడా సుప్రీంకోర్టు ఆసక్తి చూపకపోవడం ఆ పార్టీ వైఫల్యంగా అభివర్ణిస్తున్నారు. ఈ వ్యవహారంలో వైసీపీ తొందరపడిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా స్థానిక కోర్టులకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టు మెట్లెక్కడం వల్లే ఇటువంటి తీర్పు వచ్చిందని వ్యాఖ్యానిస్తున్నారు. హైకోర్టులో న్యాయం దక్కనప్పుడు సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తే బాగుండేదని, కానీ నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లడం వల్ల ప్రయోజనం దక్కలేదని అంటున్నారు. దీనివల్ల సమయం వృథా అయిందని వ్యాఖ్యానిస్తున్నారు ఇక సుప్రీంకోర్టు తాజాగా వెలువరించిన తీర్పుతో వైసీపీ చేస్తున్న న్యాయపోరాటాలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ఆ పార్టీ లీగల్ టీమ్ మరింత పకడ్బందీగా పనిచేయాల్సిన అవసరం ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలోకి మారినప్పుడు సైతం కోర్టుల్లో ఎదురుదెబ్బలు తగడం సహజమైపోయిందని అంటున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేసిన కేసు ఒక ఎత్తు అయితే,



ఇటీవల వైసీపీ ఉధృతంగా పోరాడిన డీఎస్పీపైనా న్యాయస్థానంలో చతికిల పడిందని గుర్తు చేస్తున్నారు. గత రెండేళ్లుగా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వైసీపీ వేసిన పలు పిటిషన్లకు వ్యతిరేకంగా తీర్పులు రావడాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ పరిణామాలను వైసీపీ అధిష్టానం విశ్లేషించుకోవాల్సివుందని అంటున్నారు. కోర్టుల్లో కేసులు వేసిన సమయంలో పార్టీ లీగల్ టీమ్ ఒకటికి రెండు సార్లు సరిచూసుకుంటే ఇలాంటి ఫలితాలు పునరావృతమయ్యే అవకాశాలు ఉండవని అంటున్నారు. మరోవైపు తాజాగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో వైసీపీ మళ్లీ హైకోర్టును ఆశ్రయించాల్సివుంటుందని అంటున్నారు. ఇందుకు కొంత సమయాభావం అయ్యే పరిస్థితి కనిపిస్తోందని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల వైసీపీ ఖాతాలు మరికొంతకాలం బ్యాన్ లోనే ఉండనున్నాయని విశ్లేషిస్తున్నారు.

# పొత్తులపై వైసీపీ స్టాండ్...ఏపీలో సీన్ ఇదే !

ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. అందులో మూడు పార్టీలు ముచ్చటగా కలిసి ఉన్నాయి. బీజేపీ జనసేన టీడీపీ సఖ్యతగా రెండేళ్ళకు పైగా ప్రభుత్వాన్ని నడిపిన తరువాత స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నాయి. ఈసారి ఎక్కువ సీట్లను మిత్ర పక్షాలు అయిన జనసేన బీజేపీ కోరుతున్నాయి కానీ టీడీపీ అన్నీ ఆలోచించి ఆమోదయోగ్యమైన సర్దుబాటు చేస్తుందని అంతా ఆశిస్తున్నారు. అధిక సీట్లు మిత్రులు కోరడం సహజం అయినా ఎవరికి ఎక్కడ ఏ మేరకు బలం ఉందో చూసుకుని టీడీపీ ఇబ్బంది లేకుండా పొత్తులతో ముందుకు వస్తుందని అంటున్నారు. ప్రస్తుతం సీట్ల డిమాండ్లు మిత్రుల మధ్య వస్తున్నా చివరికి అంతా కలసికట్టుగానే స్థానిక సంస్థల ఎన్నికల రంగంలోకి దిగుతారు అని అంటున్నారు. సో కూటమి వైపు నుంచి చీలికలు ఉండవు, ఇబ్బందులు అంతకంటే రావు అన్నది రాజకీయ విశ్లేషకులకు కూడా ఒక క్లారిటీ ఉంది. వైసీపీ సంగతేంటి : మరి విపక్షంలో ఉన్న వైసీపీ సంగతి ఏమిటి అన్నదే ఇక్కడ ప్రశ్న. 2024 ఎన్నికల్లో ఒంటరిగా వెళ్ళి మూడు పార్టీల కూటమితో తలపడి చేదు ఫలితాలను వైసీపీ మూటకట్టుకుంది. కేవలం 11 సీట్లు మాత్రమే ఆ పార్టీకి దక్కాయి. కూటమిలో విభేదాలు వస్తాయని వైసీపీ ఆలోచించినా అది జరిగేది కాదని కూడా అర్థం అవుతూనే ఉంది. మరి కూటమిగా బలంగా ఉన్న పార్టీలను ఢీ కొనడం అంటే సాహసమే అన్నది కూడా తెలుస్తోంది. వైసీపీ దీని మీద ఈ రకమైన వ్యూహాన్ని ఎంచుకుంటుంది అన్నది చర్చగా ఉంది. అయితే ప్రస్తుతానికి పార్టీలో వినిపిస్తున్న దాని ప్రకారం ఒంటరిగా పోటీకే వైసీపీ మొగ్గు చూపిస్తోంది అని అంటున్నారు. వామపక్షాలతో అంటూ : ఆ మధ్య దాకా వామపక్షాలతో వైసీపీ కొత్త బంధం అంటూ వార్తలు వచ్చాయి. వారితో కలిసి ప్రజా ఉద్యమాలు చేయాలని కూడా నిర్ణయించారని కూడా ప్రచారం కూడా సాగింది. అయితే అవేమీ ఆచరణలో జరగలేదు, ప్రజా పోరాటాలలో ఎవరి దారి వారిదే అన్నట్లుగా పరిస్థితి ఉంది. పైగా వామపక్షాలతో పొత్తుల దాకా వైసీపీ రాజకీయ కథ సాగేందుకు ఆస్కారం కూడా కనిపించడం లేదని అంటున్నారు. వామపక్షాలు ప్రజా సంఘాలతో పాటు కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తామని చెబుతున్న ఏబీ వెంకటేశ్వరరావు వంటి వారితో కలిసి ఉమ్మడి వేదిక ఏర్పాటు చేయాలని



చూస్తోంది అని అంటున్నారు. దాంతో ఎవరి దారి వారిదే అని కూడా చెబుతున్నారు. ఇక వైసీపీ మొదటి నుంచి ఒంటరి పోరాటాన్ని నమ్ముకుంది. దాంతో అదే బాటన నడవనుంది అని అంటున్నారు. ఏపీలో కూటమికి జనాదరణ తగ్గిందని వైసీపీ పెద్దలు అంచనా వేస్తున్నారు. అంతే కాదు 2024 ఎన్నికలకు 2026లో జరిగే స్థానిక ఎన్నికలకు బాగా తేడా ఉంటుందని కూడా ఊహిస్తున్నారు. దాంతో వైసీపీ ఒంటరిగా వెళ్ళినా కూడా మంచి ఫలితాలే సాధిస్తుందని కూడా నమ్ముతున్నారు. తమకు బలం ఉన్న స్థానాలను తప్పకుండా గెలుచుకుంటామని ఇక గతంలో గట్టి పోటీ ఉన్న చోట కూడా ఈసారి తాము విజయం సాధించేలా వ్యూహాలు రచిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో చూస్తే ఏపీలో స్థానిక ఎన్నికలు కూటమి వర్సెస్ వైసీపీగానే జరుగుతాయని అంటున్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఇతర పార్టీలు పోటీ చేసినా అసలైన రాజకీయ యుద్ధం ఈ రెండు శిబిరాల మధ్యనే ఉంటుందని అంటున్నారు. ఇక 2024 లో 56 శాతం ఓటు షేర్ సాధించిన కూటమి ఈసారి ఎంత షేర్ ని రాబడుతుంది అన్నది ఒక చర్చ అయితే వైసీపీ 40 శాతం ఓటు షేర్ మరింతగా పెరుగుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది అని అంటున్నారు.

## ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో మరో బిగ్ ట్విస్ట్..

# సైనైడ్‌తో అల్లుడి హత్య?

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకున్న ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయడంతో.. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న షేక్ సాధిక్ ఖాన్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా సౌజన్య భర్త జగదీశ్వరరెడ్డి మృతిపై నమోదైన కేసు దర్యాప్తులో కీలక అంశాలు బయటపడుతున్నట్లు సమాచారం ప్రియురాలు కాదన్నదని తనువు చాలించాడు భర్త మృతిపై సౌజన్య లేఖలో కీలక ఆరోపణలు సుమారు 45 రోజుల క్రితం సౌజన్య భర్త జగదీశ్వరరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. అయితే తన భర్త సహజ మరణం చెందలేదని.. సాధిక్ ఖాన్ విషప్రయోగం చేసి హత్య చేశాడని సౌజన్య తన లేఖలో ఆరోపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ లేఖ ఆధారంగా జగదీశ్వరరెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో సాధిక్ ఖాన్‌పై ప్రత్యేకంగా కేసు నమోదైంది. తాజా దర్యాప్తులో జగదీశ్వరరెడ్డికి సైనైడ్ ఇచ్చి హత్య చేసినట్లు అనుమానిస్తూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. నిందితుడు సైనైడ్‌ను ఓ బంగారు నగల దుకాణం నుంచి కొనుగోలు చేశాడా? దాన్ని ఎలా ఉపయోగించాడు? అనే కోణాల్లో ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి. సౌజన్యను సాధిక్ ఖాన్ మాటలతో మభ్యపెట్టి.. ఆమెతో ఉన్న వ్యక్తిగత సంబంధాలు, ప్రైవేట్ వీడియోలు, సంభాషణలను ఉపయోగించి బెదిరించాడనే ఆరోపణలు కూడా కేసులో ఉన్నాయి. కుటుంబ సభ్యులను వేధించడంతో పాటు ఆస్తులు, బ్యాంకు లాకర్ వివరాలు, ఇతర విలువైన వస్తువుల విషయంలోనూ ఒత్తిడి తెచ్చినట్లు నూకరాజు కుటుంబం రాసిన లేఖల్లో ఆరోపణలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు సౌజన్యను మతం మార్చుకోవాలని సాధిక్ ఒత్తిడి తెచ్చినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వెల్లడించినట్లు పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు గురైతే బాధితులు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు. ఆత్మహత్యకు ముందు ఏం జరిగింది? ఆగస్టు 16న నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు గోదావరి నదిలోకి దూకినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో నూకరాజు, మీనా, సౌజన్య మృతి చెందగా.. మనవడు ప్రాణాలతో బయటపడ్డాడు. అనంతరం నూకరాజు కారులో లభించిన లేఖ... సౌజన్య రాసిన లేఖలు కేసు దర్యాప్తులో



కీలక ఆధారాలుగా మారాయి. ఆత్మహత్య ఘటన అనంతరం సాధిక్ ఖాన్ పరారయ్యాడు. అతడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు పలు రాష్ట్రాల్లో గాలింపు చేపట్టి చివరకు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఆగస్టు 22న అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై కాకినాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. సౌజన్య సహకరించిందా? భాస్కర్‌రెడ్డి సంచలన ఆరోపణ ఇదిలా ఉంటే తన కుమారుడు జగదీశ్వరరెడ్డి హత్యలో సౌజన్య సహకారం కూడా ఉండొచ్చని ఆమె మామ భాస్కర్‌రెడ్డి ఆరోపించడం ఈ కేసులో మరో సంచలనంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సి ఉంది. ప్రస్తుతం పోలీసులు సాధిక్ ఖాన్ పాత్ర, జగదీశ్వరరెడ్డి మృతి వెనుక అసలు కారణం, విషప్రయోగం జరిగిందా లేదా అనే అంశాలతో పాటు సౌజన్య లేఖల్లో పేర్కొన్న విషయాలను ఆధారాలతో సరిపోల్చే పనిలో ఉన్నారు. సాధిక్ ఖాన్ అరెస్టుతో కేసులో కీలక దశకు చేరుకున్నప్పటికీ.. జగదీశ్వరరెడ్డి మరణం హత్యేనా? సైనైడ్ ఎక్కడి నుంచి వచ్చింది? ఆ విషప్రయోగంలో ఎవరి పాత్ర ఉంది? నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు దారితీసిన పూర్తి పరిణామాలేంటి? వంటి ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాలు, తదుపరి న్యాయ ప్రక్రియలోనే స్పష్టమైన సమాధానాలు లభించాల్సి ఉంది.

# బాబు - పవన్‌కు ఇది పెద్ద సవాలే...!

రాష్ట్ర స్థాయిలో అధికార పీఠాన్ని దక్కించుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఇప్పుడు అసలైన సవాలు ఎదురవుతోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సజావుగా సాగినా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు వచ్చేసరికి క్షేత్రస్థాయి సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. ప్రతి గ్రామంలోనూ దశాబ్దాలుగా ఉండే వర్గ పోరాటాలు, రాజకీయ ఆధిపత్యం, నాయకుల వ్యక్తిగత పట్టు ఈ పొత్తును క్లిష్టతరం చేస్తున్నాయి. తమ ఉనికిని కాపాడుకునేందుకు కింది స్థాయి నేతలు అధిష్ఠానం నిర్ణయాలను సైతం పక్కనబెట్టేందుకు సిద్ధపడుతుండటంతో, కూటమి సమన్వయం తీవ్ర పరీక్షగా మారింది. ఎమ్మెల్యే కోటంరెడ్డి వినూత్న ప్రయోగం! పై స్థాయిలో పవన్ - చంద్రబాబు కలిసే పని చేస్తూ వస్తున్నారు. అయితే ఈ సారి మాత్రం జనసేన నుంచి గట్టిగా రిటాక్ట్ తప్పేలా లేదు. ఇప్పటికే నాదెండ్ల మనోహర్ లాంటి జనసేన నేత ఈ సారి తమకు పట్టున్న చోట ఎక్కువ సీట్లు కావాలని డిమాండ్ తెరమీదకు తెచ్చారు. అంతకు ముందు టీడీపీ నుంచి నారా లోకేష్ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ 80 - జనసేన 15 - బీజేపీ 5 శాతం సీట్ల నిష్పత్తిలో పోటీ చేస్తాయని కాస్త అడ్వాన్స్‌గా ప్రకటన చేశారు. ఇది జనసేన కేడర్‌కు సహజంగానే కోపం తెప్పించింది. పవన్ కూడా స్థానిక ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఎక్కువ సీట్లలోనే పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. అయితే టీడీపీ నుంచి ఆ స్థాయిలో సీట్లు వస్తాయా ? అన్నది మాత్రం సందేహమే. గ్రామ స్థాయిలో జనసేన, టీడీపీ నాయకుల లెక్కలు వేరుగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో టికెట్ దక్కని నాయకులు స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే పట్టుదలతో ఉన్నారు. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. దీంతో గ్రామస్థాయిలో పట్టున్న నేతలు తమ సొంత బలాన్ని నిరూపించుకోవడానికి ఇది సరైన అవకాశంగా భావిస్తారు. కింది స్థాయి కేడర్ కూడా అలాగే భావిస్తోంది. ఈ నేపథ్యంలో





బలవంతంగా ఒకే అభ్యర్థిని రుద్దడం కంటే, కొన్నిచోట్ల 'స్నేహపూర్వక పోటీలకు' మొగ్గు చూపే పరిస్థితి కనిపిస్తోంది. ~ాశ్రీంశీ =ముఃа - కొడుక్కి సమస్య ఉందని ముందే తెలిసినా నన్ను బలిచేశారు అయితే, ఈ పోటీల్లో హద్దులు దాటకుండా చూసుకోవడం, ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీకి రాజకీయ మైలేజ్ దక్కకుండా జాగ్రత్తపడటం అత్యవసరం. కూటమిలో ఎప్పుడు గ్యాప్ వస్తుందా ? అని వైసీపీ కాచుకుని ఉంది. నియోజకవర్గ స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి ముందస్తు సర్దుబాట్లు, నామినేటెడ్ పదవుల హామీలతో అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నారు. అయితే లోకల్ నాయకులు ఎంత వరకు ఒప్పుకుంటారు ? అ విషయంలో బాబుకు, పవన్‌కు చిక్కులు తప్పవా ? అన్నది చూడాలి.

## జనగణన పద్ధతిపై రాహుల్, ఖర్గే నిరసన.. ప్రధాని మోదీకి సుదీర్ఘ లేఖ





ఢిల్లీ, : జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఈరోజు (మంగళవారం) ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు.

## డ్రగ్స్ రవాణా కేసులో మాజీ ఎయిర్ హోస్టెస్ అరెస్ట్..

న్యూఢిల్లీ: డ్రగ్స్ రవాణా కేసులో మాజీ ఎయిర్ హోస్టెస్ అరెస్టు కావడం ప్రకంపనలు రేపుతోంది. వడోదర నుంచి ముంబైకి కారులో మత్తుపదార్థాలను తరలిస్తూ ఆమె పట్టుబడింది. రూ.30 లక్షల విలువైన మెఫెడ్రోన్ డ్రగ్‌ను సరఫరా చేస్తూ అడ్డంగా బుక్కైంది. పక్కా సమాచారంతో సూరత్ పోలీసులు మాజీ ఎయిర్ హోస్టెస్‌ను, ఆమె సహాయకుడిని అదుపులోకి తీసుకోగా సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులను ముంబైలోని శాంతాక్రూజ్‌కు చెందిన మాన్సీ సయ్యద్ (41), సోహైల్ సులేమాన్ షేక్ (20)గా పోలీసులు గుర్తించారు. ముంబైలోని శాంతాక్రూజ్‌కు చెందిన మాన్సీ సయ్యద్ ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసింది. ఉద్యోగం మానేసిన తర్వాత ఆమె డ్రగ్స్ దందాలోకి దిగింది. తాజాగా ఆమె వడోదర నుంచి ముంబైకి భారీగా మెఫెడ్రోన్ డ్రగ్‌ను తరలిస్తున్నట్లు సూరత్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సోమవారం ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై పోలీసులు మాటు వేశారు. ఓ టోల్ ప్లాజా సమీపంలో మాన్సీ కారును గుర్తించి ఆపివేశారు. తనిఖీలు చేయగా రూ.30 లక్షల విలువైన 977 గ్రాముల మెఫెడ్రోన్ డ్రగ్ బయటపడింది. నిందితుల నుంచి మత్తుపదార్థాలతో పాటు మొబైల్ ఫోన్లు, డ్రగ్స్ ప్యాకింగ్‌కు ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు, కంటైనర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మాన్సీ, సోహైల్‌ను అదుపులోకి తీసుకున్నారు. మాన్సీ సయ్యద్ గతంలో మలేషియన్ ఎయిర్‌లైన్స్‌లో ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసినట్లు సూరత్ పోలీసులు తెలిపారు. ఉద్యోగరీత్యా ఆమె పలు దేశాలకు ప్రయాణించినట్లు వెల్లడించారు. 2015 నుంచే డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌తో మాన్సీకి సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. 2021లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో సుమారు 100 గ్రాముల డ్రగ్స్‌తో ఆమె పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఆ కేసులో దాదాపు నాలుగేళ్ల జైలులో గడిపినట్లు వెల్లడించారు. అప్పటి దర్యాప్తులో మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఆమెకు డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌తో ఉన్న సంబంధాలు బయటపడినట్లు అధికారులు చెప్పారు. కాగా, మాన్సీ గత డ్రగ్స్ కేసు, తాజా నెట్‌వర్క్ లింకులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# స్టాలిన్ : వీవీ ప్యాట్లు లెక్కిస్తే విజయం వరిస్తుందా ?

'తమిళనాడు ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. విజేతలకు అబినందనలు. తమిళనాడులో ఇప్పటి వరకు డీఎంకే ఆరుసార్లు అధికారంలో ఉన్నది. మేము చూడని విజయం లేదు. చూడని ఓటమి లేదు. ఈ ఎన్నికల్లో మా కూటమికి 1.54 కోట్ల ఓట్లు వచ్చాయి. టీవీకేకు, డీఎంకేకు శచ్చిన ఓట్ల తేడా కేవలం 3.52 శాతం మాత్రమే. ప్రజల నమ్మకం బలంగా ఉందని భావిస్తున్నాం'. తమిళనాడు ఎన్నికల్లో ఓటమి అనంతరం మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్, డీఎంకే పార్టీ వెల్లడించిన స్పందన ఇది. గత ఏప్రిల్ లో జరిగిన తమిళనాడు ఎన్నికల్లో మొత్తం 234 స్థానాలకు గాను 233 స్థానాలలో పోటీ చ్టసిన విజయ్ నాయకత్వంలోని టీవీకే 108, స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే 176 స్థానాలలో పోటీ చేసి 59, ఇక 172 స్థానాలలో పోటీ చేసిన అన్నాడీఎంకె 47 స్థానాలలో, కాంగ్రెస్ 5, వీసీకే 2, సీపీఐ 2, సీపీఎం 2, ఐయూఎంఎల్ 2, డీఎండీకె 1, పీఎంకె 4, బీజేపీ 1, ఎఎంఎంకె 1 స్థానంలో విజయం సాధించాయి. వాస్తవంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 118 స్థానాలు కావాలి. డీఎంకె భాగస్వామ్య పక్షాలు మద్దతు ఇవ్వడంతో విజయ్ నాయకత్వంలోని టీవీకె అధికారంలోకి వచ్చింది. అయితే ఎన్నికల్లో డీఎంకే ఓటమిని హుందాగా అంగీకరించిన డీఎంకె అధినేత, మాజీ సీఎం స్టాలిన్ వ్యక్తిగతంగా తన ఓటమిని మాత్రం అంగీకరించలేకపోతున్నాడు. ఈ ఎన్నికల్లో చెన్నై జిల్లాలోని కొలత్తూరు నియోజకవర్గం నుండి స్టాలిన్ పోటీ చేశారు. టీవీకె అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో ఓడిపోయారు. బాబుకు 82,997 ఓట్లు రాగా, స్టాలిన్ కు 74,202 ఓట్లు వచ్చాయి. 14 ఏళ్ల వయసులో 1967లో తన మామ మురసోలీ మారన్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో క్రియాశీల రాజకీయాల వైపు అడుగులు వేసిన స్టాలిన్ ఇప్పటి వరకు ఎన్నికల్లో 10 సార్లు పోటీ చేసి, ఏడు సార్లు విజయం సాధించి, మూడు సార్లు ఓడిపోయాడు. 1984లో థౌజండ్ లైట్స్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన తొలిసారి ఓటమి పాలయ్యారు. 1989లో అదే నియోజకవర్గం నుండి గెలిచి, 1991లో ఓటమి పాలయ్యారు. ఆ తరువాత 1996,



2001, 2006లలో వరసగా అదే నియోజకవర్గం నుండి విజయం సాధించాడు. 2011లో కొలత్తూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి 2016, 2021లలో వరసగా గెలిచారు. తాజాగా 2026 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. మూడు దశాబ్దాల తరువాత ఇది తొలి ఓటమి కాగా, అదీ సీఎం హోదాలో ఓడిపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఆయన మద్రాసు హైకోర్టులో ఎన్నికల్లో జరిగిన సాంకేతిక తప్పిదాలను ప్రస్తావిస్తూ వీఎస్ బాబు ఎన్నికను రద్దు చేసి, తనను విజేతగా ప్రకటించాలని కోరుతున్నారు. 286 పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ మిషన్లు వంద శాతం లెక్కించాలని, పేర్కొన్నారు. 28వ పోలింగ్ స్టేషన్లో 12 ఓట్ల తర్వాత వీవీ ప్యాట్ ఎర్రర్ 2.7 చూయించిందని, పోలింగ్ స్టేషన్ 75లో మరో వీవీ ప్యాట్ యంత్రం పనిచేయలేదని, వంద శాతం వీటిని లెక్కించాలని, తనను విజేతగా ప్రకటించాలని ఆయన కోరుతున్నారు. మరి వీవీ ప్యాట్ లను లెక్కిస్తే విజయం సాధ్యం అవుతుందా ? అన్నది చర్చానీయాంశంగా మారింది. ఈ విషయంలో కోర్టు తీర్పు ఎలా వస్తుందో వేచిచూడాలి.

# షాదిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలి

## రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు..



గోకవరం ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : : హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చలో కాకినాడలో భాగంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్, టిటిడి కళ్యాణ మండపం వద్ద ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన షాదిక్ ఖాన్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన, ర్యాలీ కార్యక్రమశీ నిర్వహించడం జరిగింది... చలో కాకినాడ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. ఆయన వెంట రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల నుంచి హిందూ బంధువులు, నాయకులు, కార్యకర్తలు, తరలివెళ్లి ర్యాలీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కేవలం హిందూత్వముపై ఉన్న భక్తి, శ్రద్ధలతోనే వీరంతా స్వచ్ఛందంగా తరలివచ్చి పాల్గొన్నారన్నారు. ఒక్క షాదిక్ ఖాన్ మాత్రమే కాదు, రాజమండ్రి, కాకినాడ వంటి ప్రాంతాల్లో రోహింగ్యాలు, ఇతర విదేశీ శక్తులు విస్తరిస్తూ హిందూ ధర్మానికి చేటు కలిగించే కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో నిందితుడైన షాదిక్ ఖాన్‌క్ (ఉరిశిక్ష) విధించే వరకు మన పోరాటం ఆగేది లేదన్నారు. కేవలం ఒక్కరోజు ధర్నా చేసి వదిలేయకుండా, దోషికి తగిన శిక్ష పడేదాకా పోరాడుతూనే ఉంటాలన్నారు. నిందితుడికి మరణశిక్ష పడాలంటూ, హిందూ బంధువులు చేసిన నినాదాలతో కాకినాడ వీధులు మార్మోగాయి అనంతరం పార్టీ నాయకుల కలిసి కలెక్టర్ లోని, కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

# తంటికొండలో మహిళల చే ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



గోకవరం ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన త శీటికొండలో కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 28వ తేదీన శ్రావణ పౌర్ణమి సందర్భముగా మహిళా భక్తులచే ఉచిత వరలక్ష్మీ వ్రతాలు జరుపుబడు నని ఆలయ కమిటీ చైర్మన్ బదిరెడ్డి అచ్చిన దో ర తెలిపారు ఈ సందర్భముగా వ్రతంలో పాల్గొనే మహిళలకు పూజ సామాగ్రి దేవస్థానం అందజేస్తుందన్నారు అంతేకాకుండా వ్రతంలో పాల్గొన్న మహిళలందరిక దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమం జరుపుతుందన్న రు.. కా వన మహిళలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాలు చే సుకోవాలన్నారు

# పెంటపల్లిలోఘనంగా బోనాల జాతర



గోకవరంఆగస్టు 25 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలోనిరంప ఎర్రం పాలెం గ్రామశివారు పెంటపల్లి గ్రామంలో బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారువే . గుళ్ళమ్మ ఆలయం నుంచి సుమారు వందమంది మహిళలు ఉపవాస దీక్షతో బోనాలు ఎత్తుకుని కాలినడకన కిలోమీటర్ దూరం నడిచి పొలాల్లో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించ రు గ ర గల నృత్యాలు మే ళ్ళ తాళాలు సన్నాయి వాయిద్యాలు నడుమున వ డీ, తోబుట్టు లంచనాలను మధ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ బోనాలను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు

# అభివృద్ధికి ప్రాధాన్యత...!

## ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లచే అభివృద్ధి పనులు ప్రారంభం

సామర్లకోట, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు అన్నారు. సామర్లకోట పట్టణ అభివృద్ధిలో భాగంగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పట్టణ పరిధి లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. బళ్ళ మార్కెట్ సెంటర్ సమీపాన గల అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం మార్గం వద్ద సుమారు రూ. 4లక్షల నిధులతో చేపట్టిన స్టీల్ రైలింగ్ ను ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు.అనంతరం పట్టణ పరిధిలో 4,5,6,7 వార్డులలో సుమారు రూ. 10 లక్షలు కౌడ, 15వ ఆర్థిక సంఘ నిధులుతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణాలకు ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి లు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, సరోజ వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు,పిట్టా జానకి రామారావు, ముత్యం రాజబాబు, తుమ్మల ప్రసాద్, అత్తిలి కృష్ణ, అందుగల జార్జి చక్రవర్తి, మంచెం సాయిబాబు, శెట్టిబత్తుల దుర్గ, మడగల శ్యామ్, గుడాల శంకర్, కాళ్ల రవీంద్ర, గోల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమానికి అంబటి సుబ్బన్న అండ్ కో రూ. 5 లక్షలు విరాళం



పెద్దాపురం, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం నిర్మాణానికి సామర్లకోట అంబటి సుబ్బన అండ్ కో పరిశ్రమ యాజమాన్యం రూ. 5 లక్షలు విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఈ విరాళాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కు యాజమాన్యం సింగవరపు సాయిబాబా, సత్యనారాయణ, విశ్వనాథ్ లు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, నాయకులు రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో కలెక్టర్ సతీమణి ప్రత్యేక పూజలు



సామర్లకోట, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : పంచారామ క్షేత్రం సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో కాకినాడజిల్లా కలెక్టర్ సతీమణి దివ్య ప్రసాద్ మంగళవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నంది మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసారు. అనంతరం ఆలయ అధికారి స్వామి వారి ప్రసాదములు, స్వామి వారి చిత్రపటం అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారిపై కొండ చిలువ హల్ చల్...



పెద్దాపురం, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణం పాండవుల మెట్టవద్ద రాత్రి సమయంలో ప్రధాన రహదారిపై ఒక కొండచిలువ హల్ చల్ చేసింది. రహదారికి ఒకవైపునుంచి మరోవైపునకు ప్రయాణం చేస్తున్న కొండచిలువ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను దాటుకుని దర్జాగా రోడ్డుపై పాకుతూ రహదారి దాటింది. ఆ సమయంలో ఆ రహదారిపై ప్రయాణం చేస్తున్న ప్రజలు కొండచిలువను ఏ మాత్రం ఇబ్బంది పెట్టకుండా అది వెళ్లేంతవరకు వేచివుండి ఆపై వారి రాకపోకలు కొనసాగించారు. ఆ కిందచిలువ వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్నాయి.

# లారీల్లో బ్యాటరీలు చోరీ...



సామర్లకోట, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో రాత్రిపూట పార్కింగ్ చేసిన మూడు లారీల్లో ఉన్న సెల్ఫ్ బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీచేశారు. స్థానికంగా ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో క్రైస్ట్ లూథరన్ చర్చి ప్రక్క రోడ్డులో ఉన్న లారీ వర్కుషాప్ వద్ద ఉంచిన మూడు లారీల్లోని సెల్ఫ్ బ్యాటరీలు అపహరించినట్టు లారీల యజమానులు ఆందోళన చెందారు. వాటి విలువ సుమారు రూ. 60 వేలు ఉండవచ్చునని చెప్పారు. ఈ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనుండగా దొంగల ఆచూకీ తెలుసుకుని న్యాయం చెయ్యాలని ఈ సందర్భంగా భాధిత యజమానులు కోరుతున్నారు.

# రామలింగేశ్వరాలయంలో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లు పూజలు

సామర్లకోట, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ పరిధిలో గల శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చినరాజప్ప, తుమ్మల బాబులకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో జరిగిన విశేష పూజల్లో వారు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ స్వామీజీ పరమానంద గురు స్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లకు వేద ఆశీర్వచనం పలికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, సరోజ వాసు, పిట్టా జానకి రామారావు, మంచెం సాయిబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, గొల్తీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ పై ఎల్ సి డి ప్రాజెక్టు స్క్రీన్ ద్వారా అవగాహన



కాజులూరు (జి ఎస్ బి వార్త) ఆగస్టు 25 : కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద,పీఎస్ఎన్ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల వద్ద బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు దిశ, కాకినాడ ఆదేశాలకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమం 2026 ను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ గురించి తెలియజేసే చిత్రాన్ని ప్రత్యేక వాహనంలో ఎల్ సి డి ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాధికారత కలిగిన యువత, బలోపేతమైన సమాజాలు, ఎయిడ్స్ రహిత భవిష్యత్తు అనే అంశాలపై నినాదాలు చేశారు. హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది,హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పట్ల సమాజంలో గల మూఢనమ్మకాలు,హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు మరియు అందుబాటులో ఉండే ఉచిత ప్రభుత్వ సేవలు గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి స్థాయిని తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఐవీపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయడంతో పాటు, క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్ఐవీ స్థాయి గురించి తెలుసుకునే సర్వేను స్థానికులతో చేయించారు. ఈ కార్యక్రమాల్లో గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్ సౌజన్య,వైద్యాధికారి డాక్టర్ సి వి ఎల్ శ్రేయ,సిహెచ్ఓ సిహెచ్ సూర్యరావు,ఎం పి హెచ్ ఎస్ డి శామ్యూల్ రాజు,స్టాఫ్ నర్స్ ఈ లక్ష్మి ప్రసన్న,ల్యాబ్ టెక్నీషియన్ జి దొరబాబు,ఫార్మసిస్టు ఏ శ్రీ లోవ లక్ష్మి,ఏఎన్ఎం లు డి పాప కుమారి,కే కనకదుర్గ,ఆశ కార్యకర్తలు,పలివెల సత్యవతి,జె చంద్రకళ,గొల్లపాలెం పివిఎన్ ఇంటర్మీడియట్ అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పివిఎన్ వర్మ,అధ్యాపకులు ఎం కృష్ణ,కే నాగబాబు,డి వి సత్యనారాయణ,ఎన్ కిరణ్ కుమార్,ఎన్ గౌరీ శంకర్,బి సంధ్యారాణి,ఎం సుబ్బలక్ష్మి,పోలీస్ కానిస్టేబుల్ లు, స్థానిక ప్రజలు మరియు బీమాబాయి మహిళా మండలి ప్రోగ్రాం డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ పి ఎస్ ఆర్ కనకాంబరం,హెల్త్ ప్రోగ్రాం ఆర్గనైజర్ జి చంద్రకళ,మండల లెవెల్ ఇంప్లిమెంటర్లు జి రామయ్య శెట్టి,డి అర్జునరావు,కే శివశంకర్,కమ్యూనిటీ ఆర్గనైజర్లు వి అనితాకుమారి,సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో "మిలాద్ ఉన్ నబీ" జరుపుకోవాలి



పెద్దాపురం, ఆగస్టు 25, జి ఎస్ బి వార్త : పెద్దాపురం డివిజన్ పరిధిలో "మిలాద్ ఉన్ నబి" వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పెద్దాపురం డిఎస్పి ఎ బాలగంగాధర్ తిలక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ముస్లీమ్ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని డిఎస్పి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలు యువత వేడుకలను చక్కటి వాతావరణంలో ఆహ్లాద భరితంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. అలాగే ప్రజలు పోలీసులకు సహకరించాలని డిఎస్పి తిలక్ కోరారు. అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా మత పెద్దలు ముందుగానే జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దాపురం డివిజన్లో వేడుకలను పురస్కరించుకుని పోలీసులు పూర్తి భద్రత, నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్, పెద్దాపురం సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నప్రసాద వితరణకు విరాళాలు



ఆత్రేయపురం ( జీఎస్ బి వార్త) ఆగస్టు 25 : గోపాలపురం వాస్తవ్యులు సలాది రామకృష్ణ మరియు సలాది దేవి నాగ మహేష్ మరియు వారి కుటుంబ సభ్యులు 100116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు. రావులపాలెం వాస్తవ్యులు తూము అగ్గన్న శ్రీమతి అమ్మడు లక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 27,666/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించారు. రావులపాలెం వాస్తవ్యులు మన్యం కృష్ణ ప్రకాష్ గుప్తా, శ్రీమతి సాయిలత దంపతులు, చిరంజీవి ఆర్యన్ గుప్తా మరియు వారి కుటుంబ సభ్యులు ?10,116/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించారు.ఖ

# సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలి

## ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్




కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : పంచాయతీ రాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాధిక్ ఖాన్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్ చేశారు. బాధితుడైన ఏఈ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంగళవారం కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సాధిక్ ఖాన్ చేసిన నేరపూరిత చర్యను యావత్ ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. సమాజంలో ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులను స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని, నిందితుడిపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ఇప్పటికే జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని, నేరం చేసిన వ్యక్తి ఏ మతానికి చెందినవాడైనా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు.ఒక వ్యక్తి చేసిన దుర్మార్గాన్ని సాకుగా చూపి మొత్తం ముస్లిం సమాజాన్ని నిందించడం, ఉగ్రవాదులుగా లేదా దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమో, వర్గాల మధ్య విభేదాలు సృష్టించడానికో ఇలాంటి సున్నితమైన అంశాలను అడ్డుపెట్టుకుని మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా కాకినాడలో హిందూ-ముస్లింలు ఎంతో ఐకమత్యంతో, సోదరభావంతో జీవిస్తున్నారని గుర్తుచేస్తూ.. శాంతి సామరస్యాలను కాపాడాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు యంత్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించి, తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సాదిక్ ఖాన్ కేసులో వైసీపీకి సంబంధం లేదు :

### తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్




కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : కాకినాడలో ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాదిక్ ఖాన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సుంకర విద్యాసాగర్ స్పష్టం చేశారు. కాకినాడ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ సాదిక్ ఖాన్‌ను బహిరంగంగా ఉరితీయాలినిందితుడు సాదిక్ ఖాన్ వల్ల ఒక నిండు కుటుంబం బలైపోయి, చిన్నారి అనాథగా మిగిలిపోవడం అత్యంత బాధాకరమని విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి పేరుతో వేధింపులకు పాల్పడి, ఆస్తులు లాక్కునే వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బాధితురాలు రాసిన లేఖలోని అంశాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, సాదిక్ ఖాన్‌తో పాటు సహకరించిన వారందరికీ కఠిన శిక్ష పడేలా చూడాలని, అవసరమైతే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. శవాలపై కుల, మత రాజకీయాలు సరికాదు నగరంలో ఏ ఘటన జరిగినా వైసీపీకి, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ఆపాదించడం దుర్మార్గమని విద్యాసాగర్ మండిపడ్డారు. ప్రోటోకాల్ ప్రకారం గతంలో ప్రజాప్రతినిధులుగా వివిధ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఫోటోలను పట్టుకుని, కేవలం సోషల్ మీడియా వ్యూస్, డబ్బుల కోసం తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాదిక్ తమ పార్టీ సభ్యుడు కాదని, అతనితో ఎటువంటి సంబంధాలు లేవని తేల్చిచెప్పారు. శాదిక్ తో పాటు మరో తొమ్మిది మంది టెర్రరిస్ట్ ముట్టాలు కాకినాడ రాజమండ్రిలో 15 కుటుంబాలను వేధించాయని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపణపై పోలీసులు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించి నిజాలు వెలుగు తీయాలని పేర్కొన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో కాకినాడ ఎంతో అభివృద్ధి చెందిందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేద, మైనార్టీ ప్రజలకు అండగా నిలిచారని, ఇలాంటి చిల్లర రాజకీయాలతో ఆయన ప్రతిష్టను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు ఆపకపోతే సంబంధిత సోషల్ మీడియా ఛానళ్లు, వ్యక్తులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్ మాట్లాడుతూ సాదిక్‌తో పాటు ఉగ్రవాదులు ఉన్నారని, 15 కుటుంబాలను వేధించారని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.?కాకినాడ నగరంలో హిందూ–ముస్లింలు ఎంతో సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని, ఇక్కడ ఉగ్రవాదులు ఉన్నారంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కాకినాడ శాంతిభద్రతలకు మారుపేరని, రాజకీయ మైలేజీ కోసం మైనార్టీలపై, వైఎస్సార్‌సీపీపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, ఎవరు తప్పు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. అలాగే సోషల్ మీడియా వేదికగా నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఎండి ఆస్కర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీం బాషా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అలీషా, జిల్లా అధ్యక్షులు ఎండి బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ రెహమాన్ ఖాన్, జిల్లా సెక్రెటరీ మహమ్మద్ కరీం, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణకు ఘన సత్కారం




అనపర్తి ఆగస్టు 25( జి.ఎస్.బి వార్త ) మండలంలోని పులుగుర్త ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసి, ఇటీవల పి.జి.టిగా మండపేట మండలం ఏడిద ఉన్నత పాఠశాలకు బదిలీ అయిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రధాన ఉపాధ్యాయులు టి.వి సురేంద్ర మాట్లాడుతూ సత్యనారాయణ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను అనేక అంశాలలో తర్ఫీదు ఇచ్చి, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో విజేతలుగా నిలిపారన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయినీ కె. సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు భోజన కంచాలు, పాఠశాల రంగుల నిమిత్తం తన సొంత నిధులు ఇచ్చారని, దాతలను ప్రోత్సహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు గొల్లపల్లి మాస్టారు సేవలను కొనియాడారు. అనంతరం విలువైన బహుమతులతో ఘనంగా సత్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ పులగుర్తలో పనిచేసిన కాలం తక్కువైన ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.

# శ్రీ మానసా దేవి సహిత జయ దుర్గ మందిరమును దర్శించుకున్న రుడా చైర్మన్ బొడ్డు...



కోరుకొండ ఆగస్టు 25 (జిఎస్ బి వార్త) : కోరుకొండ మండలం గాడాల గ్రామంలో వేంచేసి ఉన్న మానస దేవి సహిత జయ దుర్గ ఆలయము బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం దర్శించుకున్నారు. గాడాల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ చౌదరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులుకే .నాగబాబు,పుప్పాలవెంకటరత్నం,చిట్టిప్రోలుపద్దరాజు,దిడ్డి మాధవరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పడాల సత్యనారాయణ (పండు), నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం, చిటిప్రోలు పద్దరాజు, క్లస్టర్ 6 కన్వీనర్, బుచ్చింపేట మాజీ ఎంపీటీసీ దిడ్డి మాధవరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చాటపర్తి వెంకన్న, కార్యదర్శి అడ్డాల సత్యనారాయణ, గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మట్ట సూర్యనారాయణ, మట్ట పెద్ద, వేముల సత్తిరాజు, బాగల వెంకటేశ్వరరావు, బైవరపు వెంకటేశ్వరరావు, ముప్పిడిశెట్టి సుబ్బారావు, మడికి మహారాజ్, కోసూరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాడిలంకలో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే --దాట్ల సుబ్బరాజు

ఐ. పోలవరం ఆగస్ట్ 25 ( జియస్ బి వార్త)ఐ. పోలవరం మండలం, గాడిలంక: గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గాడిలంక గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన దాత సూర్య వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడలో ఘనంగా 'నశా ముక్త్ భారత్' బైక్ ర్యాలీ

### డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టీమ్, బ్రహ్మకుమారీస్ పిలుపు







కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : సమాజంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు పదార్థాల నుంచి యువతను రక్షించి, వ్యసన రహిత భారత్‌ను నిర్మించే దిశగా డ్రగ్స్ మహమ్మద్ కేవలం వ్యక్తిగత లేదా సామాజిక సమస్య మాత్రమే కాదని అది దేశ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమని ఈగల్ విభాగ సీఏ జి వెంకటేశ్వర్లు, ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు పిలుపునిచ్చారు.కాకినాడలో భారీ అవగాహన కార్యక్రమం బ్రహ్మకుమారీస్ సంస్థ, ఈగల్ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నశా ముక్త్ భారత్ అభియాన్', 'మిషన్ స్పందన్'లో భాగంగా మంగళవారం 150కి పైగా బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ర్యాలీ కార్యక్రమం సర్పవరం జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కుళాయి చెరువు జంక్షన్ మీదుగా వివేకానంద పార్క్ వరకు సాగింది. దేశాన్ని వ్యసనాల బారి నుంచి కాపాడాలనే సందేశంతో పాటు, భారత మాత వేషధారణ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా యువత "ఐ=ఖ+ూ ఎూణఐఖ దీ=ూ" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ సిఐ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ యువశక్తి సరైన మార్గంలో నడిచినప్పుడే ప్రగతి సాధ్యమని అన్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే '1972' టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలి. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు. మాదకద్రవ్యాల కేసుల్లో పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. క్రిమినల్ రికార్డు నమోదైతే యువత విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి భవిష్యత్తు నాశనమవుతుందని స్పష్టం చేశారు.వ్యసనాలకు బానిసలైన వారి సమాచారాన్ని ఈగల్ టీమ్‌కు అందిస్తే, వారికి కౌన్సిలింగ్ మరియు బ్రహ్మకుమారీస్ ద్వారా ధ్యానం (మెడిటేషన్) నేర్పించి మానసిక ప్రశాంతత చేకూరుస్తారు.ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ ద్రవ్యాల నిర్మూలన కఠిన చర్యలు తీసుకుంటున్నాయని దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు డ్రక్షకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ పోరాటం కేవలం వ్యసనపరుల కోసమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి దేశాభివృద్ధికి, భావితరాల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కళ్యాణచక్రవర్తి, బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జ్ రజనీ దీదీ, ఈగల్ టీమ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం అందరితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు.

# చెత్తమయంగా 'స్మార్ట్' కాకినాడ .. పాలకవర్గం లేక గాలికొదిలేసిన పారిశుద్ధ్యం!

### కలెక్టర్ ఆదేశాలు బుట్టదాఖలు .. అధికారుల నిర్లక్ష్యంపై నగరవాసుల ఆగ్రహం



కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : సుందర తీర ప్రాంత నగరంగా పేరొందిన కాకినాడ స్మార్ట్ సిటీ ప్రస్తుతం చెత్తాచెదారానికి నిలయంగా మారింది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది 21 ఏళ్లు గడిచినా, అందులో 11 ఏళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతుండటంతో పౌర సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. పాలకవర్గం లేకపోవడం, అధికారుల పర్యవేక్షణా లోపంతో నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా కుదేలైంది. ఫొటోలకే పరిమితమైన తనిఖీలు మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు ఉదయం వేళల్లో మెయిన్ రోడ్లలో మాత్రమే హడావుడి చేసి ఫొటోలు, వీడియోలకే పరిమితమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్గత వీధులు, పేటల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా 11వ సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నిర్లక్ష్యం తీవ్ర స్థాయికి చేరింది. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మాత్రమే చెత్త ఎత్తి, ఆ తర్వాత గాలికొదిలేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డులుగా మారిన కాలువలు నగరంలోని ప్రధాన మురుగు కాలువలు చెత్తకుప్పలతో నిండిపోయి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. వేసవిలోనే చేపట్టాల్సిన పూడికతీత పనులను వర్షాకాలంలో మొదలుపెట్టడంతో మురుగునీరు సాఫీగా సాగక దోమలు, ఈగలు ప్రబలి రోగాలు చుట్టుముడుతున్నాయి. దీనికితోడు ఎక్కడ చూసినా వీధి కుక్కల బెడద తీవ్రమై నగరవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. వాహనాల మరమ్మతులు.. సిబ్బంది కొరత నగరంలోని 14 సర్కిళ్ల పరిధిలో చెత్త సేకరణకు వినియోగించే కాంపాక్టర్లు, ట్రాక్టర్లు అనేకచోట్ల మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. వాహన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన ఖర్చులు భరించలేక సేకరణ వాహనాల సంఖ్యను కుదించారు. నగర జనాభా విస్తరణకు తగినట్లుగా పారిశుద్ధ్య సిబ్బందిని పెంచకపోవడం, రిటైరైన పర్మనెంట్, ఆప్కాస్ (ఃూజుూ) సిబ్బంది స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టకపోవడం సమస్యను మరింత జటిలం చేసింది. కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కింది స్థాయి సిబ్బంది వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, యుద్ధప్రాతిపదికన 'ర్యాపిడ్ యాక్షన్' తరహా చర్యలతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న కంబాల

### బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ...



గోకవరం ఆగస్టు 25:జి స్ బి వార్త : గోకవరం మండలం, పెంటపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వారి జాతర ఉత్సవాలు సందర్భంగా మంగళవారం బోనాలు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ–1 కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, ఆయనకు కోలాట నృత్యాలు, ఆడుతూ, పూలవర్షం కురిపిస్తూ, ఎడ్ల బండి పై ఘన స్వాగతం పలుకుతూ అలయం వద్దకు తీసుకువెళ్లారు. ఆలయంలోని ముత్యాల అమ్మవారిని దర్శించుకున్న కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామంలో కూడా పండుగలు, జాతర ఉత్సవాలు మన సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఘనంగా జరుపుకోవాలన్నారు. అందుకు కావాల్సిన సహాయ,సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం అమ్మవారి జాతర ఉత్సవాలు సందర్భంగా బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పేదల వైద్యానికి భరోసా.. ఆపదలో అండగా కూటమి ప్రభుత్వం

### 156 మంది లబ్ధిదారులకు రూ.88 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు



ఐ. పోలవరం ఆగస్ట్ 25( జియస్ బి వార్త) ముమ్మిడివరం: అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 156 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించారు. ముమ్మిడివరం మండలంలో 35 మందికి రూ.15 లక్షలు, ముమ్మిడివరం నగర పంచాయతీలో 18 మందికి రూ.14 లక్షలు, కాట్రేనికోన మండలంలో 33 మందికి రూ.15.20 లక్షలు, ఐ.పోలవరం మండలంలో 35 మందికి రూ.14 లక్షలు, తాళ్లరేవు మండలంలో 35 మందికి రూ.27 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడుకునేందుకు ఖరీదైన వైద్యం అవసరమైన సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.8 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని అర్హులైన బాధిత కుటుంబాలకు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే వివేకానంద, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, ప్రజలు, పాల్గొన్నారు.

# చాగంటి వారిని కలిసిన దేవాదాయ శాఖ ఏసీ



ఐ.పోలవరం ఆగస్ట్ 25 ( జియస్ బి వార్త) మురమళ్ల: ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ మంగళవారం కాకినాడలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, ఆలయాల్లో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి చాగంటి వారికి ఏసీ వివరించారు. మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు వేగంగా జరుగుతున్న తీరును వివరించారు. ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో, ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, ధర్మకర్తల మండలి, అర్చకులు, పురోహితులు, గ్రామస్తులు, దాతల సహకారంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామివారి విశిష్టత, ఆలయ ప్రాశస్త్యం గురించి చాగంటి వారికి వివరించినట్లు ఏసీ తెలిపారు. ఆలయ పునఃనిర్మాణ పనులు, చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలపై చాగంటి కోటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటాన్ని చాగంటి వారికి అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. మురమళ్ల ఆలయాన్ని సందర్శించాలని ఏసీ సత్యనారాయణ చాగంటి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పాఠశాలలో ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : కాకినాడ ఆలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో మహర్షి బులుసు సాంబమూర్తి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు ఘనంగా అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సూర్యారావుపేట శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్ అర్చకులు రవీంద్ర భట్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా టిఫిన్లు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వేదాశీర్వచనాలు అందించిన అర్చకులు రవీంద్ర భట్‌ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి ఆశీస్సులు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ కె. సతీష్, ట్రెజరర్ పద్మారామ్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురంలో నూతన డీఎస్పీ కార్యాలయం ప్రారంభం



ఐ. పోలవరం ఆగస్ట్ 25 ( జియస్ బి వార్త)అమలాపురం: పట్టణంలోని పాత పోలీస్ క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డీఎస్పీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఐజీ జీవీజీ అశోక్ కుమార్తో కలిసి ప్రారంభించారు. నూతన డీఎస్పీ కార్యాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కానున్నాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడంతో పాటు పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు పెచ్చేట్టి చంద్రమౌళి, మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తూరంగిని కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చేయాలని సిపిఎం నిరాహార దీక్ష.

### ఎమ్మెల్యే పంతం నానాజీ విలీనానికి అనుకూలంగా లేఖ ఇవ్వాలి.



కాకినాడ రూరల్, ఆగష్టు 25 జి ఎస్ బి వార్త : 30 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని తూరంగి గ్రామాన్ని కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ నిరాహార దీక్ష నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తొట్టిపూడి రాజా అధ్యక్షత వహించాడు. విద్యా ప్రదాత త్యాగజీవి మల్లాడి సత్యలింగ నాయకర్ విగ్రహానికి ముందుగా పూల దండలు వేసి నివాళులర్పించారు. చింతపల్లి అజయ్ కుమార్, వాసంశెట్టి చంద్రరావు, కింతాడ నరసింహమూర్తి, తట్టవర్తి సుబ్బారావు, సిహెచ్ శివకుమార్ లు దీక్షలో పాల్గొన్నారు. పార్టీ రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, జోగా అప్పారావులు దీక్షాపరులకు దండలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ కార్పొరేషన్ లో విలీనానికి అనుకూలంగా తూరంగి పంచాయతీ విలీనానికి అనుకూలంగా పాలకవర్గ తీర్మానం ఇచ్చినా విలీనం చేయకుండా నాటి ప్రభుత్వం, రాజకీయ నాయకులు తూరంగి గ్రామానికి చాలా అన్యాయం చేసారని అయన గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమ కాలం నాటి రాజకీయ నాయకులు ప్రజల కోసమే త్యాగాలు చేసేవారని, విద్యార్థుల చదువులు వారి భవిష్యత్తు కోసం త్యాగం చేసిన మల్లాడి సత్యలింగ నాయకర్ స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. తెలుగుదేశం, వైసిపి, కూటమి నాయకులు ఆరు విలీన గ్రామాల సమస్యలను పరిష్కరించకుండా ఈ గ్రామాలను వారి స్వార్థ ఆర్థిక ప్రయోజనాల కోసం బంగారు బాతుల్లా వినియోగించుకుంటున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ నాయకులు ప్రజల కోసం ఈ గ్రామాల అభివృద్ధి కోసం కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చేయడానికి త్రికరణ శుద్ధిగా పనిచేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. పంతం వెంకటేశ్వరరావు ( నానాజీ ) విలీనానికై అనుకూలంగా ప్రభుత్వానికి లేఖ ఇవ్వాలని ఆయన కోరారు. చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రభుత్వం ఆరు విలీన గ్రామాల విషయంపై ప్రజలకు సరైన ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని ఆయన కోరారు. తూరంగి గ్రామ ప్రజలు మంచినీటికి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామానికి పాలకవర్గం లేక, సుమారు 50 కోట్లు రూపాయలు కేంద్ర ఫైనాన్స్ నిధులు కోల్పోయింది. ప్రతిపక్ష వైసిపి నాయకులు మాజీ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కూటమిలో నాయకులు మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ లు ఈ విలీన గ్రామాలకు అనుకూలంగా ప్రభుత్వానికి లేఖలు ఇచ్చి రాజకీయ నిర్ణయం తీసుకోవాలని అజయ్ కుమార్ కోరారు. దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ ఈ విలీన గ్రామాలు కార్పొరేషన్ లో కలిస్తే పన్నులు పెరుగుతాయనే అపోహల నుండి ప్రజలకు పది సంవత్సరాలపాటు పన్నులు నియంత్రించాలని, రాయితీలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. విలీనంపై, ఎన్నికలపై ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోతే స్థానిక సంస్థలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కుల కోసం కోర్టుకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొట్టిపూడి రాజా, జుత్తుగ శ్రీను, అంబటి రామకృష్ణ,గొట్టుపల్లి కృష్ణ,ఆదర్శ, కె వీరబాబు, ఏటుకూరి పద్మనాభం, రాజాన సత్యనారాయణ, రమణమ్మ, కణితి సతీష్, వేపాడ వాసు, తదితరులు పాల్గొన్నారు. తూరంగి వైసిపి ఉపాధ్యక్షులు గరికిన అప్పన్న, బడే కోదండరావులు ఈ దీక్షకు మద్దతు తెలియజేశారు.

## నూతన పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతినిచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు



కాకినాడ సిటీ ఆగస్టు 26 జి ఎస్ బి వార్త : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు పుస్తక నిక్షిప్త కేంద్రం (బుక్ డిపాజిట్) కేంద్రాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) కేశవరం, కాత్రేనిపాడు ,రాజుల పాలెం ,జువ్విగూడెం, పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా అనుమతులు తీసుకున్న పరిరక్షకులకు సాయిబాబు రాజు ఈ కేంద్రాలను పాఠకులకు గ్రామాల్లో యువత కు ఉపయోగపడేలా ఈ కేంద్రాలను అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కేర్ టేకర్స్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ కే జే ఎస్ ఎల్ కుమారి, కే కిషోర్, ఎం శ్రావ్య, సాయి తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తాళ్ళరేవు గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో ముచ్చటించారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన --ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ఐ. పోలవరం: ఆగస్ట్ 25 ( జియస్ బి వార్త) మండలంలోని మురమళ్ల హైస్కూల్, కొత్త మురమళ్ల గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలను అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహం అందించడంలో తన వంతు సహకారం కొనసాగిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దాట్ల పృధ్వి రాజు పాఠశాల ఉపద్యాయులు పలువురు నాయకులు పాల్గొన్నారు



## గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలి.

### --జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి.



అమలాపురం (జిఎస్ బి వార్త) : గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఘాట్ల అభివృద్ధి, ఆధ్యాత్మిక దేవాలయాల నిర్వహణ, పర్యాటకం, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జూమ్ మీటింగ్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు – 2027 అఖండ గోదావరి పరివాహక ప్రాంతాలైన వాడపల్లి,అంతర్వేది, కోటిపల్లి, అప్పనపల్లి, కుండలేశ్వరం గోదావరి తీరంలో ఆధ్యాత్మికత, దైవభక్తి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి విశిష్టత పెంపొందించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ల నిర్వహణ పనులపై దృష్టి సారించి శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. పోలీస్, దేవాదాయ, పర్యాటకం ఇరిగేషన్,పంచాయతీ శాఖల సమన్వయంతో నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆమె తెలిపారు. గోదావరి పుష్కరాల సమయంలో భక్తులు రద్దీ నియంత్రణ పై దృష్టి సారించి, బస్సులు రాకపోకలు విషయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. గోదావరి పుష్కరాలు సమయంలో భక్తులు తాకిడి మరింత పెరిగే అవకాశం ఉన్నందున తాత్కాలిక గృహాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డివిజన్ మండల స్థాయి అధికారులు రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు : డాక్టర్ చప్పిడి



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి కృతజ్ఞతాభివందనములు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. కాకినాడరూరల్ మండలం ఇంద్ర పాలెం గ్రామం 14వ బూత్ లో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి వెళ్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పిల్లి వెంకటరమణమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు తీసుకు వెళుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని త్వరలోనే పదివేల పైగా ఉద్యోగాలు ప్రకటన విడుదలవుతుంది కాబట్టి పిల్లలంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు

### జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారి




కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : మరణానంతరం చేసే నేత్రదానం ఇద్దరు అంధులకు కొత్త చూపునిస్తుందని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ శ్రీమతి ఎస్. లావణ్య కుమారి పేర్కొన్నారు. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా 'లకంసాని వీరేస్ మానస్ రెడ్ క్రాస్ ఐ బ్యాంకు' రూపొందించిన అవగాహన గోడ పత్రికను రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావుతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ లావణ్య కుమారి మాట్లాడుతూ, నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నేత్రదాన ప్రతిజ్ఞ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే రెడ్ క్రాస్ సంస్థ సమాజానికి అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. అనంతరం రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 8 కేంద్రాలలో నేత్ర సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ నేత్ర సేకరణ కేంద్రాలను విస్తరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏడీ (ఇూణ) శ్రీమతి రమణమ్మ, రెడ్ క్రాస్ ఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి యూటీఎఫ్ డిమాండ్




కాకినాడ సిటీ ఆగస్టు 25 జి ఎస్ బి వార్త : ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల గా విధులు నిర్వహిస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ (ఇజు) నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద మంగళవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సూరిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్లో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఎటువంటి మినహాయింపులు ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1)కి తగిన సవరణలు చేయించాలని, తద్వారా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుంచి శాశ్వత విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.?యూటీఎఫ్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే స్పెషల్ టెట్లో అర్హత మార్కులను 60గా నిర్ణయించాలని కోరారు. ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలని, ఆన్లైన్ విధానం కాకుండా పరీక్షలను ఆఫ్లైన్ పద్ధతిలోనే జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని (మెమోరెండం) జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి. నాగమణి, సహాధ్యక్షుడు ఎన్. గోవిందరాజులు, కోశాధికారి పి.వి.ఎన్. గణేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె. పెద్దిరాజు, ఆర్. జయప్రకాష్, సీహెచ్ ఆశీర్వాదం, జి. సతీష్, వి. సోనీ తదితర ఉపాధ్యాయ నేతలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూరంగి సత్య దుర్గా నగర్‌లో 30 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

కాకినాడ,రూరల్ (జిఎస్ బి వార్త ) : కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామ పంచాయతీ పరిధిలోని సత్య దుర్గా నగర్ కాలనీ వాసులు గత 30 ఏళ్లుగా డ్రైనేజీ సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత పాలకులు పట్టించుకోకపోవడంతో మురుగునీటిని బకెట్లతో ఎత్తి బయట పోయాల్సిన దుర్భర పరిస్థితిని అనుభవించారు, గత ఎన్నికల ప్రచారంలో స్థానిక సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పంతం నానాజీ , అధికారంలోకి వచ్చాక దీనికి శాశ్వత పరిష్కారం చూపుతానని ప్రజలకు హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీకి డ్రైనేజీ మంజూరు చేయించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. మూడు దశాబ్దాల నాటి తీవ్ర సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పంతం నానాజీ కి కాలనీ ప్రజలు, మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ వద్దు బ్రో అంటూ అంగన్వాడీ టీచర్లకు అవగాహన




యు కొత్తపల్లి ఆగస్టు 25(జి ఎస్ బి వార్త )ఉప్పాడ బాయ్స్ హై స్కూల్ లో ట్రైనింగ్ పొందుతున్న అంగన్వాడీ టీచర్లకు "డ్రగ్స్ వద్దు బ్రో" పేరుతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఎస్ ఐ వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాను అరికట్టేందుకు ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత దారితప్పి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, తల్లిదండ్రులకు మరియు సమాజానికి భారంగా మారుతున్నారని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు ముందస్తు సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించి ప్రభుత్వం తో కలిసి రక్ష రహిత సమాజాన్ని తీసుకురావడానికి భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికల జాబితా అభ్యంతరాల స్వీకరణ పై సమావేశం



యు కొత్తపల్లి ఆగస్టు 25, జి ఎస్ బి వార్త )గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రముల జాబితా ప్రచురణ అభ్యంతరముల స్వీకరణ పై కొత్తపల్లి మండలములో గల అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకుల సమావేశముఎంపిడిఓ లక్ష్మీరెడ్డి నిర్వహించారు. ఈ సమావేశమునకు అందరు రాజకీయ పార్టీల నాయకులు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. మరియు పోలింగు కేంద్రముల జాబితాలు పరిశీలించి సముఖత వ్యక్తము చేసారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రావు అక్షయ్, బి జె పి నాయకులు పంపన శేషు, వైకాపనుండి గోపి హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## రత్నగిరి వనదుర్గమ్మ ఆలయంలో నాల్గవరోజుకు చేరుకున్న "జాతర"

### శ్రీ మహాలక్ష్మీదేవిగా అమ్మవారు

### ఘనంగా పూజలు, చండీహోమాలు, సూర్యనమస్కారాలు.





అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగష్టు – 25 : రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస జాతర మహోత్సవాలు నాల్గవ రోజైన మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. శ్రావణ శుద్ధ త్రయోదశి మంగళవారం అమ్మవారు సిరులొసగే తల్లి శ్రీ మహాలక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారికి చండీహోమం, లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఉదయం 8.30 గంటల నుండి గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరుణలు, మంటపారాధన, నవగ్రహలింగార్చన, జపములు, చండీ పారాయణలు, మూలమంత్రజపములు, నవవరార్చన,సూర్యనమస్కారములు, కౌముధిపూజలు (బాల), సువాసినీ పూజ, కలశస్థాపన, మండపారాధన తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పుష్పశోభితం గావించారు. సూర్యనమస్కాల కార్యక్రమాన్ని ఋత్వికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు శ్రావణమాస జాతర హోత్సవాలలో భాగంగా ఈనెల 28 వరకూ వనదుర్గమ్మ తల్లి వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. నాల్గవ రోజైన మంగళవారం మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుటకు ఉదయం నుండి, రాత్రి వరకూ భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి, అమ్మవారిని దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారు 26 తేదీన శ్రీ గాయత్రీ దేవి, 27 తేదీన శ్రీ వారాహి మాత, 28 తేదీన శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్లుగా భక్తులకు దర్శనమిస్తారు. 28 తేదీ ఆఖరు రోజున ఉదయం 11 గంటలకు జరిగే చండీహోమం పూర్ణాహుతితో జాతర కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి.

## స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యం

### స్వర్ణాంధ్ర మహిళా శిక్షణ కేంద్రంలో ఉత్తీర్ణతా పత్రాలు అందించిన రుద్రమదేవి

మహిళలకు శిక్షణ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ కృషి అభినందనీయమని కందుకూరి విద్యాసంస్థల విశ్రాంతి ప్రిన్సిపల్ కే. రుద్రమదేవి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రాజెక్టు లో భాగంగా జరుగుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా 83వ బ్యాచ్లో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారికి ఉత్తీర్ణతా పత్రాలను జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రుద్రమదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, వృత్తి నైపుణ్యం పొంది తద్వారా ఉపాధిని పొందడంతో స్వయం వృద్ధిని సాధించవచ్చు అన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ 28 సంవత్సరాలుగా వేల మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి ప్రోత్సహించడం ఆదర్శనీయమన్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణా మగ్గం వర్క్ కంప్యూటర్ మరియు బ్యూటిషన్ కోర్సులను ఉచితంగా అందిస్తున్నామన్నారు ఇప్పటివరకు సుమారు 20,000 మందికి పైబడి శిక్షణ పొందారని అనేకమంది స్వయం ఉపాధిని పొందుతున్నారన్నారు ఆసక్తిగల మహిళలు స్వర్ణాంధ్ర సేవా సంస్థ లాలాచెరువులో స్వయంగా సంప్రదించాలని లేదా 9849847489 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి రుద్రమదేవిని స్వర్ణాంధ్ర మహిళ శిక్షణ కేంద్రం తరపున సత్కరించి జ్ఞాపకం బహుకరించారు ఈ కార్యక్రమంలో కుట్టు టీచర్ దివ్య, బ్యూటీషియన్ టీచర్ పూర్ణ సిబ్బంది హరికృష్ణ, మీరా కుమారి తదితరులు పాల్గొన్నారు.





# సినీ కబుర్లు

## కృతి సనన్ డ్రెస్సింగ్ వివాదంపై కంగనా రియాక్షన్..



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, ఎంపీ కంగనా రనౌత్ మరోసారి తన ఘాటు వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె బాలీవుడ్ భామ కృతి సనన్ ధరించిన దుస్తులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రక్షాబంధన్ సందర్భంగా కృతి నటించిన ఓ జ్యువెలరీ బ్రాండ్ యాడ్‌లో ఆమె వేసుకున్న డ్రెస్సింగ్ శైలిపై నెటిజన్లతో పాటు కంగనా కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ వాతావరణంలో సంప్రదాయ దుస్తులకు ఆప్షన్లు ఉన్నప్పుడు ఇలాంటి డ్రెస్‌లకు ఎందుకు ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆమె ప్రశ్నించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. అసలు వివాదం ఏమిటి?: ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గివా' ఇటీవల రాఖీ పండుగను పురస్కరించుకుని ఓ కమర్షియల్ యాడ్‌ను విడుదల చేసింది. ఈ ప్రకటనలో కృతి సనన్ బ్రా తరహా బ్లౌజ్, డ్రేప్డ్ స్కర్ట్ ధరించి కనిపించారు. పవిత్రమైన రక్షాబంధన్ పండుగకు సంబంధించిన యాడ్‌లో ఇలాంటి బోల్డ్ దుస్తులు ధరించడం ఏంటని సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని హేళన చేసేలా ఈ యాడ్ ఉందంటూ కృతి సనన్‌ను ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ డ్రెస్సింగ్ వివాదంపై కంగనా రనౌత్ తనదైన శైలిలో స్పందించారు. "ఈ రోజుల్లో మహిళలకు దుస్తుల విషయంలో చాలా రకాల ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇక కాక్‌టైల్ డ్రెస్సులు, లెహంగా చోలీలు, జీన్స్, సాంప్రదాయ చీరలు వంటివి ఎన్నో అందుబాటులో ఉన్నప్పుడు, బికినీ లేదా ఇన్నర్‌వేర్ తరహా దుస్తులు ధరించి రాఖీ కట్టడం ఏంటి? ఈ యాడ్‌ను కావాలనే అసభ్యకరంగా తీసినట్లు కనిపిస్తోంది" అని కంగనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియాలో ఈ యాడ్‌పై పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నప్పటికీ, అలాగే కంగనా రనౌత్ ఘాటు విమర్శలు చేసినప్పటికీ కృతి సనన్ గానీ, సదరు జ్యువెలరీ బ్రాండ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. విమర్శలపై కృతి ఎలా స్పందిస్తుందో అని బాలీవుడ్ వర్గాలతో పాటు అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పండుగల వేళ సంస్కృతి ముఖ్యం: సంప్రదాయ పండుగలకు సంబంధించిన ప్రకటనల్లో దుస్తుల ఎంపిక విషయంలో జాగ్రత్త వహించాలని, సంస్కృతికి భంగం కలగకుండా చూసుకోవాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరి కంగనా చేసిన ఈ ఆప్షన్స్ అండ్ ప్రయారిటీ వ్యాఖ్యలపై కృతి సనన్ ఏ రకంగా రియాక్ట్ అవుతుందో వేచి చూడాలి!

## మళ్లీ పాత పల్లవిలో నయా స్టార్!



టాలీవుడ్ కామెడీ కింగ్‌గా ఓ వెలుగు వెలిగిన అల్లరి నరేష్ తనదైన మేనరిజం, టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తూ ఎన్నో విజయాలను అందుకున్నారు. వరుస హాస్య చిత్రాలతో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన కాలక్రమేణా ప్రేక్షకుల అభిరుచి మారుతున్న తరుణంలో తన జోనర్‌ను మార్చాలని నిర్ణయించుకున్నారు. కేవలం నవ్వులకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక చిత్రాలు చేయాలనే ఉద్దేశంతో సీరియస్ యాక్షన్ థ్రిల్లర్ బాట పట్టారు. ఈ క్రమంలోనే నరేష్ నటించిన -నాంది- మంచి విజయాన్ని సాధించడంతో నరేష్ ఇకపై సీరియస్ పాత్రలే చేస్తారని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత వచ్చిన కొన్ని యాక్షన్ .. థ్రిల్లర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. ప్రయోగాలు బాగానే ఉన్నా? నరేష్ నుంచి ప్రేక్షకులు కోరుకునే అసలు వినోదం మిస్సవుతోందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో .. అభిమానుల్లో గట్టిగా వినిపించింది. ఈ విషయాన్ని గ్రహించిన అల్లరి నరేష్ పంథాను మార్చుకుని మళ్లీ తనకు కలిసొచ్చిన కామెడీ జోనర్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారు. ప్రేక్షకులకు బోరు కొట్టించిన పాత ధోరణికి భిన్నంగా సరికొత్త ఫన్ .. ఎంటర్‌టైనర్ కథలతో ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగానే నరేష్ నటిస్తోన్న తాజా చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం నరేష్ చేతిలో -రంభా ఊర్వశి మేనక- వంటి ఫాంటసీ టచ్ ఉన్న పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రం ఉంది. చంద్రమోహన్ చింతా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనుకోని పరిస్థితుల్లో భూమి మీదకి వచ్చిన దేవకన్యల వల్ల హీరో పడే ఇబ్బందుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అలాగే -సభకు నమస్కారం-, -కనక దుర్గ- వంటి వినోదాత్మక చిత్రాల్లోనూ నటిస్తున్నారు. నరేష్ ఒక్కసారిగా సీరియస్ రూట్ నుంచి మళ్లీ తన మార్క్ కామెడీ బాటలోకి రావడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నరేష్ మళ్ళీ పాత కామెడీ పల్లవిని అందుకుంటే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రమోషన్స్ కష్టాలు చెప్పిన హీరో అలాగని యాక్షన్ థ్రిల్లర్లు నరేష్ కు సెట్ అవ్వలేదు అని కాదు. యాక్షన్ పాత్రల్లో సైతం తనదైన ముద్ర వేసారు. అందులో ఎలాంటి సందేహం లేదు. అయితే కథలు రొటీన్ గా ఉండటంతో అవి ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వలేదు. -మహర్షి-లో రైతు కొడుకు పాత్రతో నరేష్ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆ పాత్రతో నరేష్ సెకెండ్ ఇన్నింగ్స్ పూర్తిగా మారిపోతుందనుకున్నారు. కానీ ఆ తర్వాత ఎంచుకున్న కథలు కనెక్ట్ కాకపోవడంతో రేసులో వెనుకబడ్డారు.




## సూపర్ ఛాన్స్.. నాలుగు పదులు దాటినా ముద్దుగుమ్మ అదే జోష్



సినిమా ఇండస్ట్రీలో 'ఇష్టం' సినిమాతో పాతిక ఏళ్ల క్రితం అడుగు పెట్టిన శ్రియ ఇప్పటి వరకు సినిమాలు చేస్తూ బిజీగానే ఉంది. ఏడాదికి రెండు మూడు సినిమాల్లో కనిపించడం ద్వారా తన తరం హీరోయిన్స్ మాత్రమే కాకుండా ఈతరం హీరోయిన్స్ సైతం నోరు వెళ్లబెట్టి మరీ చూసే విధంగా చేస్తుంది. శ్రియ కెరీర్ ఖతం అయినట్లే అనుకున్న ప్రతిసారి వరుస సినిమాల్లో నటించడం ద్వారా లైన్‌లోనే ఉన్నట్లుగా చెప్పకనే చెబుతూ వస్తుంది. శ్రియ ఈ మధ్య కాలంలో హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా కథలో కీలకమైన పాత్రలు, గెస్ట్ రోల్స్, నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలను సైతం చేస్తూ వస్తుంది. గత ఏడాది రెట్రో, మిరాయ్ సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా మిరాయ్ సినిమాలో శ్రియ పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా సినిమాకు శ్రియ హీరో అని చాలా మంది సైతం కామెంట్స్ చేసిన విషయం తెల్సిందే. రజనీకాంత్‌తో శ్రియ మూవీ... ఇక ఈ ఏడాదిలో ఇప్పటికే సందక్కారి అనే తమిళ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాతో మరోసారి తమిళ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో మరో రెండు మూడు తమిళ సినిమాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా బాబీ ప్రధాన పాత్రలో నటిస్తున్న నాన్ వైలెన్స్ సినిమాలో శ్రియ కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ సినిమా గురించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తాజాగా శ్రియ మరో తమిళ మూవీని కన్ఫర్మ్ చసింది. రజనీకాంత్‌తో కలిసి ఉన్న ఫోటోను శ్రియ షేర్ చేయడం ద్వారా తన కొత్త సినిమాను ప్రకటించినట్లు అయింది. గతంలో రజనీకాంత్‌తో శ్రియ సినిమా చేసిన విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో వచ్చిన శివాజీ మూవీ హాలీవుడ్ రేంజ్‌లో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు ఈ కాంబో రిపీట్ కాబోతుంది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ధర్మన్.. తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ధర్మన్ అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ స్టార్ హీరో రామ్ కీలక పాత్రలో నటించబోతున్నాడు అనే వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. ఆ వార్తల్లో నిజం ఎంత అనే విషయమై క్లారిటీ రాలేదు, కానీ ధర్మన్ సినిమాలో తాను కనిపించబోతున్నట్లుగా శ్రియ ఒక ఫోటోను షేర్ చేయడం ద్వారా క్లారిటీ ఇచ్చింది. మొన్నటి వరకు ధర్మన్ రెండో షెడ్యూల్ జరిగింది. తాజాగా హైదరాబాద్‌లో ధర్మన్ మూడో షెడ్యూల్‌ను ప్రారంభించారు అనే విషయం తెల్సిందే. రజనీకాంత్‌తో పాటు ముఖ్య నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా షూటింగ్ కోసం శ్రియ హైదరాబాద్‌లో ఉందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు ఆమె స్వయంగా రజనీకాంత్‌తో ఉన్న ఫోటోను షేర్ చేయడం ద్వారా ధర్మన్‌లో ఆమె నటిస్తున్న విషయం కన్ఫర్మ్ అయింది. ప్రమోషన్స్ కష్టాలు చెప్పిన హీరో రజనీకాంత్ ధర్మన్ మూవీలో.. శ్రియ వయసు నాలుగు పదులు దాటి కూడా చాలా కాలం అయింది. సాధారణంగా ఈ వయసులో హీరోయిన్స్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి, అమ్మగా, అత్తగా లేదంటే అక్క, వదిన పాత్రల్లో నటిస్తారు. కానీ శ్రియ మాత్రం ఇంకా హీరోలతో రొమాన్స్ చేసే పాత్రలను చేయడంతో పాటు, కథలో అత్యంత కీలకమైన పాత్రలు మాత్రమే చేస్తుండటం విశేషం. అయిదు పదుల వయసు వచ్చే వరకు శ్రియ హీరోయిన్‌గానే సినిమాలు చేసే అవకాశం ఉన్నట్లుగా ఆమె జోరు చూస్తూ ఉంటే అనిపిస్తుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లైవ్ లోనే గుట్టు విప్పిన టీమ్ రజనీకాంత్‌తో ఉన్న ఫోటోను తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన శ్రియ హ్యాపీ డే అంటూ పోస్ట్ చేసింది. అంటే రజనీకాంత్‌తో ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లుగా కన్ఫర్మ్ అయింది. సూపర్ స్టార్‌తో షూటింగ్‌లో ఒక్క రోజు పాల్గొన్నా అది కచ్చితంగా హ్యాపీడే అవుతుంది. అందుకే శ్రియ ఇది తనకు హ్యాపీ డే అంటూ ఫోటోను షేర్ చేయడం జరిగింది. మరి ధర్మన్ లో శ్రియ పాత్ర ఏంటి? ఎంత సమయం కనిపిస్తుంది? అనేది సినిమా విడుదలైతే కానీ క్లారిటీ వచ్చే అవకాశం లేదు.

## దురంధర్ పాపకు ఇది పెద్ద టాస్కే



చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సారా అర్జున్ ఇప్పుడు పూర్తిగా రూట్ మార్చేసింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న వాళ్లు హీరోయిన్‌గా ఎదగడం ఇండస్ట్రీలో చాలా కష్టమైన టాస్క్. చాలామందికి ఈ ట్రాన్సిషన్ దగ్గరే కెరీర్ స్లో అవుతుంది. కానీ సారా విషయంలో మాత్రం పరిస్థితి రివర్స్ అయింది. ప్రస్తుతం ఆమె లైనప్ చూస్తుంటే కమర్షియల్ హీరోయిన్‌గా తనకంటూ ఒక కొత్త స్పేస్ క్రియేట్ చేసుకునేలా కనిపిస్తోంది. సారా కెరీర్ స్పీడ్ గా మారడానికి కారణం దురంధర్ సినిమా. ఆ ప్రాజెక్ట్‌లో ఆమె కనిపించిన తీరు జనాలకు బాగా కనెక్ట్ అయింది. అప్పటివరకు చిన్న పాత్రల్లో సారాను చూసిన ప్రేక్షకులు, ఆ సినిమాతో ఆమెను పరిణితి చెందిన నటిగా యాక్సెప్ట్ చేశారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో వచ్చిన ప్రాజెక్ట్ కావడంతో సారాకు దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. హీరోయిన్ పాత్రల వైపు వెళ్తున్న కరెక్ట్ టైమ్‌లో ఇలాంటి హిట్ పడటం ఆమెకు ప్లస్ అయింది. ‌ూశ్రీంశీ =ఖుం – ఫ్లాప్‌ల తర్వాతే అసలు స్టార్‌డమ్.. ఒక్క హిట్‌తో మారిపోతున్న స్టార్ కెరీర్లు! దురంధర్ ఇచ్చిన బూస్ట్‌తో ఇప్పుడు సారా తెలుగులో మ్యాజిక్ సినిమా చేస్తోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆమె మెయిన్ లీడ్ రోల్ ప్లే చేస్తోంది. కథను తన భుజాల మీద వేసుకుని స్క్రీన్ మీద ఫుల్ లెంగ్త్ హీరోయిన్‌గా ఆమె ఎంతవరకు మెప్పిస్తుంది అనేది ఈ సినిమా రిజల్ట్ తో క్లియర్ అవుతుంది. ఈ సినిమాల లైనప్ ఒక ఎత్తు అయితే, సారా చేతికి వచ్చిన మరో ఆఫర్ గురించి ఇండస్ట్రీలో పెద్ద టాక్ నడుస్తోంది. దిగ్గజ నటి మధుబాల బయోపిక్ లో నటించే ఛాన్స్ సారాకు దక్కింది. ప్రొడ్యూసర్ సంజయ్ లీలా భన్సాలీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జస్మీత్ కె. రీన్ దర్శకత్వం వహించనున్నారు. ఒక మామూలు హీరోయిన్ పాత్ర చేయడం వేరు, మధుబాల లాంటి లెజెండరీ యాక్ట్రెస్ ను తెరమీద బతికించడం వేరు. ఇప్పటి జనరేషన్ అమ్మాయిగా కనిపిస్తున్న సారా, ఈ బయోపిక్ కోసం పూర్తిగా పాత కాలం నాటి వాతావరణంలోకి వెళ్లాలి. ఆనాటి నటీమణుల లుక్, హావభావాలు, నడిచే తీరు పర్ఫెక్ట్‌గా పట్టుకోవాలి. జనాలకు తెలిసిన మొహాన్ని తెరమీద ప్రెజెంట్ చేస్తున్నప్పుడు కచ్చితంగా పోలికలు వస్తాయి. వాటిని తట్టుకుని నటనతో మెప్పించడం అనేది ఈ వయసులో సారాకు ఒక పెద్ద సవాల్ లాంటిదే. సారా దగ్గర ఇప్పుడు అసలు ప్లస్ వయసు. చిన్న వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్ అనుభవం, ఆ తరువాత పాన్ ఇండియా గుర్తింపు, హీరోయిన్ ఛాన్స్, బయోపిక్ లాంటి బరువైన పాత్ర అన్నీ ఒకేసారి వచ్చాయి. ఈ దశలో రెండు మూడు కథలు సరిగ్గా ఎంచుకుంటే చాలా త్వరగా పెద్ద హీరోయిన్ల లీగ్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. లేదంటే ఈ స్పీడ్ అంతే త్వరగా తగ్గిపోవచ్చు. అందుకే ఇప్పుడు ఆమె నెక్స్ట్ సెలక్షన్స్ చాలా కీలకం.

## త్వరలోనే ది ప్యారడైజ్ సెకండ్ సింగిల్..



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా ది ప్యారడైజ్‌పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే రిలీజైన ఆయా షేర్ సాంగ్ సినిమాకు కావాల్సిన మ్యూజికల్ బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే సెకండ్ సింగిల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఫస్ట్ సాంగ్ భారీ స్థాయిలో రెస్పాన్స్ ను అందుకోవడంతో సహజంగానే తర్వాతి పాటపై కూడా అదే స్థాయి ఇంపాక్ట్ ఉంటుందా అనే డిస్కషన్ మొదలైంది. ఆయా షేర్ కు వచ్చిన భారీ వ్యూస్, సోషల్ మీడియాలో కనిపించిన ట్రెండ్ సినిమాకు మ్యూజిక్ ఎంత కీలకంగా మారిందో చెప్పకనే చెబుతున్నాయి. ముఖ్యంగా అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ ఈ ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తోంది. దీంతో సెకండ్ సాంగ్ విషయంలో ఆడియన్స్ అంచనాలు సాధారణ స్థాయిలో లేవు. ఫస్ట్ సింగిల్‌ను మించి కొత్తగా ఏదైనా చూపించగలరా అనే ఆసక్తి ఇప్పుడు అభిమానుల్లో కనిపిస్తోంది. ఇక ఈసారి సెకండ్ సాంగ్ విషయంలో మరో అంశం కూడా క్యూరియాసిటీని పెంచుతోంది. డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల షేర్ చేసిన స్టూడియో ఫోటోలో అనిరుధ్ రవిచందర్, ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్ కనిపించడం చర్చనీయాంశంగా మారింది. సెకండ్ సాంగ్ రికార్డ్ పూర్తైన సందర్భంగా అనిరుధ్, కాసర్ల శ్యామ్ ఆశీర్వాదం తీసుకుంటున్నట్టుగా కనిపించడం ఈ పాట స్వభావంపై కొత్త ఊహాగానాలకు తెరలేపింది. కాసర్ల శ్యామ్ సాంగ్స్ లో కనిపించే తెలంగాణ నేటివిటీ, మాస్ పదజాలం, స్థానిక జీవనశైలికి దగ్గరగా ఉండే లిరికల్ ఫ్లేవర్‌కు స్పెషల్ ఐడెంటిటీ ఉంది. మరోవైపు అనిరుధ్ మ్యూజిక్ కు ఎనర్జీ, మాస్ అప్పీల్ ప్రధాన బలాలు. ఈ ఇద్దరి కలయికలో సాంగ్ వస్తుండటంతో ది ప్యారడైజ్ సెకండ్ సింగిల్‌లో లోకల్ ఫ్లేవర్‌తో పాటు హై ఎనర్జీ ఉండొచ్చనే అంచనాలు పెరుగుతున్నాయి. అయితే సాంగ్ ఎలా ఉండబోతుందనే విషయంపై మేకర్స్ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆసక్తి మరింత కొనసాగుతోంది. ఆ విజువల్ బజ్‌కు ఇప్పుడు మ్యూజిక్ బజ్ కూడా తోడవుతోంది. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో సినిమా రిలీజ్‌కు రెడీ అవుతున్న నేపథ్యంలో, సెకండ్ సింగిల్ ప్రమోషన్స్‌కు మరింత ఊపునిచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఆయా షేర్ సక్సెస్ తర్వాత సెకండ్ సాంగ్‌కు అంచనాలు పెరగడం ఒకవైపు సవాలే అయినా, అనిరుధ్--కాసర్ల శ్యామ్ కాంబినేషన్ మరోవైపు సినిమాకు కొత్త క్యూరియాసిటీని తీసుకొచ్చింది. మరి ఈ అంచనాలను సెకండ్ సింగిల్ ఏ స్థాయిలో అందుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## ముంబై డాన్ తో హీరోయిన్ వార్నింగ్.. లైవ్ లోనే గుట్టు విప్పిన టీమ్




కికు యనమల హీరోగా నటించిన సర్వైవల్ థ్రిల్లర్ 'కికు చిరంజీవి' ఈ నెల 28న థియేటర్లలోకి రాబోతోంది. దీప్తి నడిమింటి నిర్మాతగా, సుభ సాయి వెంకట్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో కాశిష్ ఖాన్ హీరోయిన్ గా నటించింది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న చిత్ర యూనిట్, రీసెంట్ గా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో సినిమా గురించి, అలాగే షూటింగ్ టైమ్ లో ఎదురైన ఇబ్బందుల గురించి మాట్లాడారు. ఈ ప్రెస్ మీట్ లో నిర్మాత దీప్తి నడిమింటి మాట్లాడుతూ.. తమ సినిమాలో హీరోయిన్ గా నటించిన కాశిష్ ఖాన్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాశిష్ ఇంతకుముందు రెండు సినిమాలు చేసినా పెద్దగా గుర్తింపు రాలేదని, కానీ తన సినిమాలో మంచి ప్రాధాన్యత ఉన్న పాత్ర ఇచ్చామని దీప్తి చెప్పారు. షూటింగ్ సమయంలో హీరోయిన్ కొంత ఇబ్బంది పెట్టిందని ఆమె పరోక్షంగా ప్రస్తావించారు. "ఆమెకు మేనేజర్ లేరు, నాకే ఆ అవకాశం కావాలని అడిగితే నమ్మి ఇచ్చాము. కానీ తర్వాత కొంత ఇబ్బంది పడ్డాము" అని దీప్తి వివరించారు. అవుట్ డోర్ షూటింగ్ లో కూడా కొన్ని డిమాండ్స్ చేస్తూ ఇబ్బంది పెట్టిందని, ఒక దశలో క్యారవాన్ లో నుంచి దిగనని చెప్పిందని నిర్మాత ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె అడిగిన అగ్రిమెంట్ ప్రకారమే పేమెంట్లు కూడా ఇచ్చుకుంటూ వచ్చామని, ప్రమోషన్స్ లో పాల్గొంటే ఇవ్వాల్సిన 1 లక్షా 4 వేల రూపాయలు కూడా ఇస్తామని చెప్పాము. అది అగ్రిమెంట్ లో క్లియర్ గా ఉందని కూడా దీప్తి చెప్పారు. కానీ ప్రమోషన్స్ కు రాకముందే ఆ డబ్బులు అడిగిందని, ముందే ఇవ్వకపోతే రానని చెప్పి ఈరోజు ప్రెస్ మీట్ కు కూడా రాలేదని దీప్తి ఆవేదన వ్యక్తం చేశారు. ‌ూశ్రీంశీ =ఖుం – ఫ్లాప్‌ల తర్వాతే అసలు స్టార్‌డమ్.. ఒక్క హిట్‌తో మారిపోతున్న స్టార్ కెరీర్లు! కికు యనమల కూడా ఈ విషయంపై స్పందించారు. ముంబైలో ఠాకూర్ అనే ఒక డాన్ ఉన్నాడని, అతన్ని అడ్డుపెట్టుకుని హీరోయిన్ బెదిరింపులకు పాల్పడిందని కికు ఆరోపించారు. "ఆ ఠాకూర్ అనేవాడు ఎవరో నాకు తెలియదు. కానీ అతను కెరీర్ నాశనం చేస్తానని బెదిరిస్తున్నాడట" అని కికు అసహనం వ్యక్తం చేశారు. ఆ ముంబై డాన్ కు హీరో కికు యనమల గట్టి వార్నింగ్ ఇచ్చారు. "తమ్ముడు ఠాకూర్.. ఈ వీడియో నువ్వు చూస్తున్నావో లేదో నాకు తెలియదు. కానీ ఒక విషయం గుర్తుపెట్టుకో. తెలుగు అమ్మాయిల గురించి ఏమైనా తేడాగా మాట్లాడితే ముంబై వచ్చి మరీ చెప్పు తీసుకుని కొడుతుంది" అని కికు ఘాటుగా స్పందించారు. ఎవరి కెరీర్ ను ఎవరూ నాశనం చేయలేరని, ముఖ్యంగా తెలుగు అమ్మాయి కెరీర్ ను అసలు ఎవరూ ఏం చేయలేరని ఆయన స్పష్టం చేశారు. ప్రమోషన్స్ కష్టాలు చెప్పిన హీరో హీరోయిన్ కు ఇవ్వాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ గురించి నిర్మాత దీప్తి చివర్లో ఒక నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రమోషన్స్ కు రాని కారణంగా ఆమెకు ఇవ్వాల్సిన 1 లక్షా 4 వేల రూపాయలను తిరుపతి తిరుమల దేవస్థానంలో చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్స్ కోసం నడుస్తున్న ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చేస్తున్నట్లు చెప్పారు. ఆమెకు ఆ డబ్బును ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెబుతూ, తమ సినిమా కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్లు ఆమె ముగించారు.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## UN Watchdog Calls on India to Protect Tribals, Dalits From Police Violence



GENEVA: India must better protect tribal peoples and disadvantaged castes subjected to extrajudicial killings, torture and violence by law enforcement, a United Nations watchdog said Tuesday. The UN Committee on the Elimination of Racial Discrimination (CERD) said the world's most populous country also urgently needed to address hate crimes against Bengali-speaking Muslims. "The committee was gravely concerned about reports of large-scale violations perpetrated by law enforcement officials against ethnic and ethno-religious groups, Indigenous and Tribal Peoples, including Scheduled Tribes, Scheduled Castes, particularly Dalits, and non-citizens," it said in a statement on its findings. "These included racially motivated violence, excessive use of force, extrajudicial killings, arbitrary and prolonged detention without due process, torture, ill-treatment and sexual violence." The committee called on India to investigate all such allegations and bring those responsible to justice. CERD, a committee of 18 independent rights experts, monitors adherence to the Convention on the Elimination of All Forms of Racial Discrimination by its 182 member countries.

Under the convention, which came into force in 1969, countries must eliminate racial discrimination, eradicate practices of segregation and guarantee equality before the law. India appeared for review before CERD earlier this month, for the first time since 2007, with Solicitor General Tushar Mehta leading its delegation. The committee highlighted an increase in law enforcement operations targeting Rohingya, Bengali-speaking Muslims, migrants and asylum-seekers.

It said police stops and identity checks involving racial profiling had reportedly resulted in arbitrary arrest and detention without due process, as well as torture and mistreatment. The committee also voiced concerns about deportations and forced returns of people needing international protection. It urged India to "urgently address discrimination, hate speech and hate crimes" against such groups, protect their rights, and refrain from collective expulsions. CERD's opinions and recommendations are non-binding but carry reputational weight. In a statement, India's mission said that during the review, its delegation "highlighted our pluralism; diversity; scale and complexity; constitutional and legal framework and safeguards... as we continue our journey towards ensuring equality, dignity and opportunity for all Indians".

## Mahabali Hugs, Biryani Invite: Keralam Celebrates Nabidinam, Onam Together



Palakkad: Keralam witnessed a heartwarming display of religious and cultural harmony on Tuesday as Nabidinam coincided with Uthradam, the eve of Thiruvonam, with a person dressed as the mythical demon king Mahabali welcoming a Nabidinam rally at Vennakkara here. Nabidinam, or Eid-e-Milad, marks the birth anniversary of Prophet Mohammed and the legend of Mahabali forms the basis for the Onam celebrations organised by the local Hindu community.

A person dressed as the mythical demon king Mahabali, who is loved by people, warmly shook hands with Muslim participants of the Nabidinam rally and distributed refreshments to children accompanying the procession. Muslim men in traditional attire hugged the person dressed as Mahabali, creating a symbolic celebration of communal harmony.

'Mahabali' also distributed refreshments to Muslim children who performed Duff Muttu, a traditional folk art form popular among the Muslim community, as part of the Nabidinam celebrations. When one of the children invited the "king" to have biryani, Mahabali graciously accepted the invitation and said, "I will definitely come." "Nabidinam and Uthradam falling together is itself a great thing. It is an occasion of unity, so we decided to celebrate them together. The aim is to celebrate religious harmony and convey a message of unity to society and the world," one of the organisers said.

Across Keralam, believers observed Nabidinam with elaborate programmes, including prayer gatherings at mosques and madrassas from early morning. Large rallies carrying the Prophet's messages were taken out at several places, accompanied by children's cultural performances. Leaders from the religious, community and political spheres participated in Nabidinam message rallies at various locations.

Community feasts, distribution of sweets and other refreshments were also organised as part of the celebrations. The coincidence of Nabidinam with Utradam, the first day of Onam celebrations, also led to heavy crowds in public places across the state. Meanwhile, Leader of Opposition Pinarayi Vijayan extended Nabidinam greetings to the people. In a message, the former chief minister said Prophet Mohammed conveyed to the world the great message of love for humanity, brotherhood and equality. "At a time when hatred and intolerance are on the rise, this universal message of humanity holds great relevance. May the Nabidinam celebrations help spread the message of love, brotherhood and peace to more people," he said.

## Children, Elderly People At Most Risk, Doctors Warn



New Delhi: As H1N1 cases rise in the national capital, doctors and health experts have pointed out that children, elderly people, pregnant women and those with chronic illnesses are the most vulnerable to severe infection.Delhi has recorded over 2,300 Influenza-A cases this year, including more than 1,777 H1N1 cases till Friday, with 114 H1N1 cases reported on Thursday alone, according to health department data. "The rise in H1N1 cases has brought preventive vaccination back into the conversation," said Dr Bharat Gopal, senior director, respiratory and sleep medicine, Medanta Mediclinic, Defence Colony and Medanta-The Medicity. More people have been enquiring about seasonal influenza vaccination, particularly high-risk individuals and families with children or elderly members, he said. Dr Bibhu Anand, physician at Sir Ganga Ram Hospital, said, "The swine flu test is easily available in almost all hospitals and diagnostic centres."

Testing at private hospitals generally costs between Rs 1,500 and Rs 5,000, while a full respiratory BioFire panel can cost between Rs 9,000 and Rs 15,000. In government hospitals, the cost is "almost negligible," he said. Dr Anand also said that multiplex PCR testing can be done only at restricted laboratories and the decision to test should be based on the patient's symptoms, clinical presentation and the treating physician's assessment.

The increase in cases is being reflected in the number of patients seeking medical consultation at hospitals across Delhi-NCR. "The number of patients has increased by around five to six in the past week, translating into a 22-25 per cent rise," said Dr Aakashneel Bhattacharya, consultant, infectious disease, Paras Health, Gurugram. At Sri Balaji Action Medical Institute, around eight to 10 patients with flu-like symptoms are coming to the clinic daily, while two to three patients with more serious flu illness are being admitted, said Dr Arvind Aggarwal, director, internal medicine.

At Apollo Spectra Hospital, Dr Ali Sher, senior consultant, internal medicine, said the hospital has seen an increase in patients seeking consultation for flu-like symptoms in recent weeks, some with serious respiratory complaints. The latest figures show a sharp year-on-year rise in H1N1 infections. Delhi recorded 1,777 cases till August 20, against 229 during the corresponding period last year, representing an increase of more than six times, Dr Gopal said. Commonly reported symptoms include fever, cough, sore throat, headache, body ache, chills, fatigue, runny nose and nasal congestion. Some patients, particularly children, may also experience nausea, vomiting or diarrhoea. Doctors said most patients with uncomplicated influenza can be treated on an outpatient basis and do not require hospitalisation. Admission is generally considered when patients develop pneumonia, breathing difficulties, reduced oxygen saturation, persistent high fever or worsening of an existing medical condition. "We are seeing both patterns. Many patients are seeking medical advice early because of increased awareness about H1N1, while some continue to delay consultation and arrive only when symptoms become persistent or severe," Dr Gopal said. Dr Ali Sher said that while increased awareness has prompted many patients to seek medical advice at an early stage, some continue to delay consultation and resort to self-treatment until their condition worsens. Some patients continue to mistake fever, cough and lethargy for a routine viral illness, said Dr Gopal. Doctors have cautioned against self-medication, particularly with antibiotics without medical advice, as well as against delay, as influenza can progress to pneumonia and other respiratory complications in high-risk patients. People must seek medical attention if they feel severe breathlessness, persistent chest pain, oxygen saturation below 94 per cent, confusion, bluish lips or fingertips, or fever that returns after initially improving, they said. Doctors also recommended maintaining hand and respiratory hygiene, wearing masks in crowded places, avoiding close contact with infected people and staying home or isolating when unwell.

## 'Loud DJ' Kills Elderly Woman With Chest Pain in Bareilly

Bareilly: A 60-year-old woman died here in the Aliganj area after suffering pain her chest, caused allegedly by a loud DJ system mounted on a tractor-trolley, police said on Tuesday. She was on her way to a temple for jalabhishek. The incident took place on Monday in Maholiya village, when Kamla Devi was travelling with her daughter-in-law Nanu to the Gauri Shankar temple. According to family member Dorilal, the DJ system blared at a high decibel around 400-450 metres from the temple. As the tractor passed them, Kamla Devi clutched her chest and sat down. She did not get up thereafter, he said. Loud sound and its vibrations caused her death, Dorilal claimed. Circle Officer (Aonla) Hemant Upadhyay said the family refused the post-mortem and took the body home. Her last rites were performed on Tuesday. According to the family, Kamla Devi had a history of high blood pressure and was sensitive to loud sound.



## British PM Burnham Hits a Chord on Kyiv Visit



Kyiv:British Prime Minister Andy Burnham on Monday strummed on a guitar and also went to a shopping mall destroyed by a Russian strike as he visited Kyiv to show his country's support for Ukraine. The walk-around occurred as he was in the capital for Ukraine's Independence Day and to attend a meeting of allies backing Kyiv as it fends off Russia's invasion, now in its fifth year. It was Burnham's first trip abroad since taking office as prime minister last month. At one point, Burnham stopped to play some chords on a guitar next to a Ukrainian soldier in the back of a soundproofed van, an AFP photographer saw. According to media, Burnham played a tune by the British rock band The Smiths, and said he believed music can "lift spirits" on Ukraine's front line. Burnham also went to a Kyiv shopping centre that was destroyed by a Russian attack in May, mingling with locals and having selfies taken with them.

The war in Ukraine has worsened this year, with Russia escalating its strikes. The number of civilian deaths has climbed to its highest level since the first months of Moscow's 2022 invasion. Diplomatic efforts initiated by the United States have stalled as Washington gets bogged down and diverted by its war against Iran. Speaking earlier alongside President Volodymyr Zelensky, Burnham vowed that Britain "will continue our support for Ukraine's defence" and compared the fighting to what allies faced against Nazi Germany. The Kremlin on Monday accused Britain of prolonging the war by helping Ukraine with missile technology.

## Telangana Government Approves Ticket Price Hike for Yash's Toxic

Hyderabad: The Telangana government has accorded permission for a hike in ticket prices for Yash-starrer Toxic, which is scheduled to hit theatres on August 26. The revised ticket prices will be applicable for 10 days from the film's release. Directed by Geetu Mohandas, Toxic features an ensemble cast including Nayanthara, Kiara Advani, and Huma Qureshi. Produced by KVN Productions and Monster Mind Creations. Expectations are very high on the film. Not only Yash's fans but also the movie lovers are eagerly waiting for the release of the film. As per the government order (GO), the enhanced ticket rates will apply to all theatres in the state. Single-screen theatres can charge an additional Rs 50, including GST, while multiplexes and special theatres can charge an additional Rs 100, including GST. The GO also directed KVN-Monster Mind Creations LLP to compulsorily contribute Rs 1 crore to the Telugu Film Industry Employees' Welfare Committee account operated by the Telangana Film Development Corporation (FDC).

District Collectors, Commissioners of Police, licensing authorities and other concerned officials have been directed to take necessary action and ensure compliance by theatre managements.

# అదృష్టాన్ని తీసుకొచ్చే వెదురు మొక్క

వాస్తు శాస్త్రంలో వెదురు మొక్క లేదా లక్కీ బ్యాంబు చాలా శుభప్రదమైన, ముఖ్యమైన స్థానం ఉంది. దీని ప్రాముఖ్యత అందం లేదా అలంకరణకు మాత్రమే కాదు.. జీవితంలో సానుకూల శక్తి, సంపద, అదృష్టం, సమతుల్యతను తీసుకురావడానికి ఇది ఒక శక్తివంతమైన నివారణగా పరిగణించబడుతుంది. దీనిని సరైన దిశలో పెంచుకోవడం వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కొత్త అవకాశాలకు మార్గం లభిస్తుందని నమ్మకం.

ప్రకృతిలో మొక్కలకు విశేషమైన స్థానం ఉంది. మొక్కలు ఏ ప్రదేశంలో ఉన్నా.. ఆ ప్రదేశాన్ని అయినా చాలా ఆకర్షణీయంగా మారుస్తాయి. అంతేకాదు మొక్కలు శక్తివంతమైన శక్తికి కేంద్రంగా కూడా పనిచేస్తాయి. మొక్కలు ఇల్లు లేదా కార్యాలయంలోని వాతావరణాన్ని మార్చగలవు. అయితే మొక్కలను ఇంట్లో పెంచుకునే సమయంలో వాస్తు శాస్త్రం ప్రకారం సరైన వాస్తు స్థానాన్ని అనుసరించి పెంచుకోవాలి. అప్పుడు ఈ మొక్కలు అద్భుతాలు చేయగలవు.

ఆ ప్రదేశాన్ని అయినా చాలా ఆకర్షవాస్తు శాస్త్రం, ఫెంగ్ షుయ్ రెండింటిలోనూ వెదురు మొక్కలను నాటడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. వెదురు మొక్క లేదా లక్కీ బ్యాంబు సరైన దిశలలో ఉంచితే అవి అదృష్ట ఆకర్షణగా పనిచేస్తాయని చెబుతారు. ఈ మొక్కలు జీవితంలో స్వస్థత, పెరుగుదలకు చిహ్నంగా పరిగణించబడుతుంది. కనుక ఇంట్లో వెదురు మొక్కను వాస్తు అనుకూల దిశలో పెంచుకోవాలి. ఇంటి లోపల వెదురు మొక్కను ఉంచడానికి ఆగ్నేయం, తూర్పు ఈ రెండు దిక్కులు అనువైనవి.

వాస్తు శాస్త్రం, ఫెంగ్ షుయ్ రెండింటిలోనూ వెదురు మొక్కలను నాటడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. వెదురు మొక్క లేదా లక్కీ బ్యాంబు సరైన దిశలలో ఉంచితే అవి అదృష్ట ఆకర్షణగా పనిచేస్తాయని చెబుతారు. ఈ మొక్కలు జీవితంలో స్వస్థత, పెరుగుదలకు చిహ్నంగా పరిగణించబడుతుంది. కనుక ఇంట్లో వెదురు మొక్కను వాస్తు అనుకూల దిశలో పెంచుకోవాలి. ఇంటి లోపల వెదురు మొక్కను ఉంచడానికి ఆగ్నేయం, తూర్పు ఈ రెండు దిక్కులు అనువైనవి.

ఆగ్నేయ దిక్కు: ఆగ్నేయ దిశ జీవితంలో సంపద స్వేచ్ఛగా ప్రవహించడాన్ని సూచిస్తుంది. సంపద నిరంతరం ప్రవహించడానికి వెదురు మొక్కను ఉంచడానికి



ఇది ఉత్తమ దిశ. ఈ మొక్కకు శ్రేయస్సును ఆకర్షించే లక్షణాలను పెంచడానికి ఆకుపచ్చ, పసుపు లేదా బంగారు రంగు కుండీలను ఉపయోగించండి. శ్రేయస్సును పెంచడానికి ఈ మొక్క చుట్టూ ఎరుపు రిబ్బన్‌ను కట్టండి. వెదురు విరగకుండా వంగగల సామర్థ్యం అనుకూలత , బలాన్ని సూచిస్తుంది.

తూర్పు దిశ: తూర్పు దిశ వెదురు మొక్కను ఉంచడానికి ఉత్తమమైన దిశలలో ఒకటి. ఎందుకంటే ఈ దిశ సానుకూల శక్తిని సూచిస్తుంది. వెదురు మొక్క బోలు కాండం బహిరంగత, సంభాషణను సూచిస్తుంది. ఈ మొక్క శక్తి ఉచిత ప్రవాహాన్ని అనుమతిస్తుంది. సానుకూలతను ప్రోత్సహిస్తుంది.

ఉత్తర దిశ: ఉత్తర దిశ వృద్ధి, శ్రేయస్సును సూచిస్తుంది. ఈ దిశలో వెదురు వేగంగా పెరగితే జీవితంలో, విజయానికి సంబంధించిన కదలికతో ముడిపడి ఉంటుందని, సంపద, శాంతి, ఆనందాన్ని ఆకర్షిస్తుందని చెబుతారు. కెరీర్ వృద్ధి, విజయానికి శక్తినివ్వడానికి కార్యాలయం లేదా ఇంటి ఉత్తర దిశలో వెదురు మొక్కను ఉంచండి. ఈశాన్య దిక్కు: వాస్తు శాస్త్రంలో ఈశాన్య దిశ మంచి ఆరోగ్యాన్ని సూచిస్తుంది. మొక్కను ఈశాన్య దిశలో ఉంచడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయి. లక్కీ బ్యాంబును ఒక గాజు పాత్రలో చిన్న తెల్లటి గులకరాళ్ళు, నీటితో ఉంచండి. తద్వారా దాని ప్రశాంత శక్తిని పెంచుతుంది.

# హెపటైటిస్ ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి

మానవ శరీరంలో కాలేయం ప్రధాన భాగం. ఇది ఎన్నో విధుల్ని నిర్వర్తిస్తుంది. కాలేయం పోషకాల్ని ప్రాసెస్ చేసి, రక్తాన్ని ఫిల్టర్ చేస్తుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. అధికంగా మద్యం సేవించడం, టాక్సిన్స్ పేరుకుపోవడం, కొన్ని మందులు తీసుకోవడం, అనారోగ్య పరిస్థితులు హెపటైటిస్‌కు కారణవుతాయని డాక్టర్ అంటున్నారు. 'హెపటైటిస్' అనే పదం "హెపాటో" అంటే కాలేయం, "ఐటిస్" అంటే వాపు అనే పదాల నుంచి వచ్చింది. అందుకే హెపటైటిస్ అంటే కాలేయం యొక్క వాపు అని అర్థం. కాలేయం వాపు అంటే మీ లివర్ ఆరోగ్యంగా లేదని అర్థం.

హెహటైటిస్ రకాలు : ఈ వ్యాధి యొక్క ఐదు ప్రధాన వైరల్ వర్గీకరణలు. హెపటైటిస్‌ఎ, దీ, జ, ఙ, లేదా జు. హెపటైటిస్‌ఎ, జు వైరస్‌లు సాధారణంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. అయితే హెపటైటిస్ B, C, D వైరస్‌లు తీవ్రమైన, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. కొన్ని రకాల్లో ఎటువంటి తీవ్రమైన సమస్యలు ఉండవని డాక్టర్ అంటున్నారు. మరికొన్ని దీర్ఘకాలికంగా అంటే కాలేయం యొక్క మచ్చలు (సిర్రోసిస్), కాలేయ పనితీరు కోల్పోవడం, కొన్ని సందర్భాల్లో కాలేయ క్యాన్సర్‌కు కూడా కారణమవుతాయి.

హెపటైటిస్ లక్షణాలు : అన్ని హెపటైటిస్ కేసులలో ప్రారంభ లక్షణాలు ఉండవు. లేదంటే చర్మం లేదా కళ్ళు పసుపు రంగులో ఉండటం (కామెర్లు), వికారం, కడుపు నొప్పి, అలసట, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయి. కాలేయ ఆరోగ్యం చాలా అవసరం. అందుకే హెపటైటిస్ లక్షణాల్ని సకాలంలో గుర్తించాలి. హెపటైటిల్ ఉంటే కనిపించే లక్షణాలు..

జ్వరం, కామెర్లు, ముదురు రంగు మూత్రం, వికారం/వాంతులు, కుడివైపు పొత్తికడుపు నొప్పి, తలనొప్పి, దద్దుర్లు, కీళ్ల నొప్పి, అలసట, ఆకలి లేకపోవడం

**హెపటైటిస్ కారణాలు** : సాధారణంగా, వైరల్ ఎటియాలజీ ఈ వ్యాధికి కారణమవుతుంది. హెపటైటిస్ వైరస్ వల్ల సంభవిస్తే, దానిని వైరల్ హెపటైటిస్ అని పిలుస్తారు. అనేక వైరస్‌లు హెపటైటిస్‌కు కారణమవుతాయి. కానీ వాటిలో అత్యంత సాధారణమైనవి హెపటైటిస్‌ఎ, దీ, జ, జు వైరస్‌లు. ఈ నాలుగు వైరస్‌లు ప్రధానంగా కాలేయాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే వీటిని సమిష్టిగా హెపటోట్రోపిక్ వైరస్‌లు అని పిలుస్తారు. హెపటైటిస్‌ఎ, జు దాదాపు ఒకే విధంగా ప్రవర్తిస్తాయి. హెపటైటిస్ B అనేది రక్తం, శారీరక ద్రవాల ద్వారా వ్యాపించే కాలేయ సంక్రమణ. చికిత్స చేయకపోతే, ఇది తీవ్రమైన కాలేయ నష్టాన్ని కలిగిస్తుంది.

నిర్ధారణ : మీకు హైపటైటిస్ ఉంటే డాక్టర్ కాలేయ పనితీరు పరీక్షను సజెస్ట్ చేయవచ్చు. ఈ పరీక్షలో బిలిరుబిన్, SGOT, SGPT, గామా GT, మరెన్నో ఉన్నాయి. అయితే, SGOT , SGPT (కాలేయం ద్వారా ఉత్పత్తి అయ్యే రెండు ఎంజైమ్‌లు) హెపటైటిస్ ఉందో లేదో సూచించే రెండు భాగాలు. SGOT, SGPT లకు సాధారణ విలువలు 40 కంటే తక్కువగా ఉంటాయి. ఈ విలువలు ఒకటిన్నర రెట్లు మించి ఉంటే, అంటే 60 SGOT / SGPT లేదా రెండింటి కంటే ఎక్కువ ఉంటే, అది హెపటైటిస్‌ని సూచిస్తుంది.

**హెపటైటిస్ నివారణ :** టీకా – హెపటైటిస్ ఎ, హెపటైటిస్ దీ లకు ప్రభావవంతమైన టీకాలు అందుబాటులో ఉన్నాయి. అవి సంక్రమణను అంటే వ్యాధిని నివారించడానికి అత్యంత నమ్మదగిన పద్ధతులు.

పరిశుభ్రత – సరైన చేతులు కడుక్కోవడం, సురక్షితమైన నీరు ,శుభ్రమైన ఆహార పద్ధతులు హెపటైటిస్ ఎ, ఇని నిరోధించవచ్చు.

సురక్షిత పద్ధతులు – సూదులు పంచుకోవడం మానుకోండి. సురక్షితమైన లైంగిక సంబంధం కలిగి ఉండండి. హెపటైటిస్ బి, హెపటైటిస్ సిని నివారించడానికి సురక్షితమైన రక్త మార్పిడి ముఖ్యమని గుర్తించుకోండి.

**చికిత్స ఎంపికలు :** హెపటైటిస్ చికిత్స హెపటైటిస్ రకం, పరిస్థితి యొక్క తీవ్రతను బట్టి మారుతుంది. తీవ్రమైన హెపటైటిస్ ఎ, హెపటైటిస్ ఇ సాధారణంగా సహాయక సంరక్షణతో వాటంతట అవే నయం అవుతాయి. దీర్ఘకాలిక హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కోసం యాంటీవైరల్ మందులు చాలా అవసరం. కాలేయం తీవ్రంగా దెబ్బతిన్న తీవ్రమైన సందర్భాల్లో లివర్ మార్పిడి అవసరం కావచ్చు.

**ఆహారం యొక్క ప్రాముఖ్యత :** సమతుల్య ఆహారం కాలేయ పనితీరుకు మద్దతు ఇవ్వడమే కాకుండా రోగులకు కోలుకునే ప్రక్రియను గణనీయంగా పెంచుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి వాటిని మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఈ ఫుడ్స్ కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, సంతృప్త కొవ్వులు, చక్కెర ఎక్కువ ఉన్న ఆహారాల్ని నివారించాలని డాక్టర్ చెప్పారు. అంతేకాకుండా ఎక్కువ ఐరన్, ఉప్పు ఉన్న ఆహారాలు తీసుకోవడం కూడా కాలేయానికి మంచిది కాదని నిపుణులు అంటున్నారు. హెపటైటిస్ ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చెప్పిన డాక్టర్, నిర్లక్ష్యం చేస్తే మీ లివర్ ప్రమాదంలో పడుతుంది

ఏ చిన్న పని చేసినా మీ శక్తి అంతా తగ్గిపోయినట్లు అనిపిస్తుందా, మీ చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారాయా? అయితే, ఈ లక్షణాలు ఏ మాత్రం సాధారణం



కావని గుర్తించుకోండి. ఈ లక్షణాలు ఉంటే మీరు హెపటైటిస్‌తో బాధపడుతున్నారని అర్థం. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హెపటైటిస్‌తో బాధపడుతున్నారు. ఇది సైలెంట్ కిల్లర్. ఇవాళ ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం. ఈ సందర్భంగా డాక్టర్ పినాకిన్ పటేల్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, నారాయణ హాస్పిటల్, అహ్మదాబాద్ హెపటైటిస్ గురించి పూర్తి వివరాలు వెల్లడించారు. ఆయన హెపటైటిస్ రకాలు, హెపటైటిస్‌కు కారణమేమిటి, లక్షణాలు, రోగ నిర్ధారణ, నివారించడానికి పాటించాల్సిన చిట్కాల గురించి వివరించారు.

# తియ్యగా ఉండే ఒకే ఒక ఆకుతో క్యాన్సర్ తగ్గుతుందట, ఎలా పని చేస్తుందో తెలుసా



స్టీవియా లీవ్స్. ఇలా చెప్తే చాలా మందికి అర్థం కాకపోవచ్చు. మధుపత్రి అంటే మాత్రం కొంతమందికైనా తెలిసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిస్ పేషెంట్స్ కి దీని గురించి తెలిసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే చక్కెరకు బదులుగా ఈ మధుపత్రినే వాడుతుంటారు. చక్కెర లాగానే తీపిగా ఉండే ఈ ఆకులతో షుగర్ కంట్రోల్ లో ఉంటుంది. అందుకే..దీన్ని నేచురల్ స్వీట్ నర్ గా వాడతారు.

రోజుకు ఓ టేబుల్ స్పూన్ మేర ఈ ఆకులు వాడితే చాలరు. షుగర్ కంట్రోల్ అవుతుందని చాలా అధ్యయనాలు చెప్పాయి. అయితే..కేవలం షుగర్ మాత్రమే కాదు. క్యాన్సర్ రాకుండా ఉండాలన్నా ఈ ఆకులు చాలా బాగా పని చేస్తాయని జపనీస్ స్టడీలో తేలింది. క్యాన్సర్ కణాలను అడ్డుకోవడంలో స్టీవియా లీవ్స్ శక్తిమంతమైన ఆయుధంలా పని చేశాయని వివరించింది. మరి ఈ ఆకులలో అంత శక్తి ఎలా ఉంది. ఏ గుణాల వల్ల క్యాన్సర్ ని అడ్డుకోగలుగుతున్నాయి. ఈ వివరాలు చూద్దాం. వీటినే మధుపత్రి అని కూడా పిలుస్తారు. కేవలం షుగర్ ని కంట్రోల్ చేయడానికే పనికి వస్తాయనుకున్న ఈ ఆకులతో క్యాన్సర్ ని కూడా అడ్డుకోవచ్చని ఓ అధ్యయనం వెల్లడించింది. జపాన్ లో కొంత మంది శాస్త్రవేత్తలు చేసిన రీసెర్చ్ లో ఇది వెల్లడైంది. ఫర్మెంట్ చేసిన స్టీవియా ఆకులలో యాంటీ క్యాన్సర్ గుణాలను గుర్తించారు. అయితే దీనిపై ఇంకా లోతుగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇప్పుడు ప్రాథమికంగా గుర్తించిన కొన్ని విషయాలను పంచుకున్నారు సైంటిస్ట్ లు. భవిష్యత్తులో క్యాన్సర్ ని జయించడంలో స్టీవియా లీవ్స్ కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే..ముఖ్యంగా పాంక్రియాటిక్ క్యాన్సర్ ని అడ్డుకోవడంలో ఇది చాలా బాగా పని చేస్తున్నట్టు గుర్తించారు. ఆ క్యాన్సర్ కణాలు పెరగకుండా ఇది కట్టడి చేస్తోంది. మరి ఇంకా ఏ విధంగా ఇది పని చేస్తోందో కూడా వివరించారు. ఇప్పుడు వస్తున్న రకరకాల క్యాన్సర్స్ లో చాలా ఇబ్బంది పెడుతోంది పాంక్రియాటిక్ క్యాన్సర్. పైగా దీనికి ట్రీట్మెంట్ కూడా చాలా కష్టం. లక్షణాలు చాలా ఆలస్యంగా బయటపడతాయి. అప్పటికే క్యాన్సర్ కణాలు అంతటా వ్యాపించి ఉంటాయి. ఆ సమయంలో కీమోథెరపీ లాంటివి చేయాల్సి ఉంటుంది. అయితే..ఈ థెరపీ చేసినా కూడా బతికిన వారు కనీసం 10 శాతం మంది కూడా ఉండరు. అంతగా ప్రాణాలు తీసేస్తోంది ఈ పాంక్రియాటిక్ క్యాన్సర్. ఇలాంటి ప్రాణాంతక క్యాన్సర్ ని అడ్డుకోవడంలో స్టీవయా లీవ్స్ చాలా బాగా పని చేస్తున్నట్టు జపనీస్ సైంటిస్ట్ లు గుర్తించారు. స్టీవియా మొక్కలు ఎక్కువగా సౌత్ అమెరికాలో ఉంటాయి. వీటిలో నేచురల్ షుగర్ ఉంటుంది. రుచి తీపిగా ఉంటుంది. ఈ ఆకులలో బయోయాక్టివ్ కంపౌడ్స్ అధికంగా ఉంటాయి. వీటిలోనే యాంటీ క్యాన్సర్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. అయితే..వీటిని ఫర్మెంట్ చేయకుండా వాడితే పెద్దగా ప్రభావం చూపించడం లేదనీ గుర్తించారు సైంటిస్ట్ లు.

ఫర్మంటేషన్ అంటే పులియబెట్టడం. ఎప్పుడైతే ఈ ఆకులను ఫర్మంటేషన్ కి గురి చేశారో అందులో మైక్రోబయాల్ గుణాలు పెరుగుతాయి. పూర్తిగా వాటి పనితీరు మారిపోతుంది. అయితే.. ల్యాక్టోబాకిల్లస్ తో ఈ ఆకులను ఫర్మెంట్ చేసి చూశారు. దీని వల్ల క్లోరో జెనిక్, మిథైల్ ఈస్టర్ ఉత్పత్తి అయ్యాయి. వీటిలోనే యాంటీ క్యాన్సర్ గుణాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. ఫర్మంటేషన్ కి ముందు ఆకులతో పోల్చి చూస్తే తరవాత ఈ ఆకులు క్యాన్సర్ పై యుద్ధం చేయడంలో ఇంకాస్త శక్తిమంతంగా మారినట్టు హిరోషిమా యూనివర్సిటీకి చెందిన సైంటిస్ట్ లు గుర్తించారు. ల్యాబ్ టెస్టులలో ఈ ఫర్మెంటెజడ్ స్టీవియా ఆకులను క్యాన్సర్ సెల్స్ పై ప్రయోగించి చూశారు. భారీ మొత్తంలో క్యాన్సర్ కణాలు చనిపోయినట్టు గుర్తించారు. అంతే కాదు. క్యాన్సర్ కణాలు ఎక్కువ సంఖ్యలో విడుదల కాకుండా ఈ ఆకులు అడ్డుకున్నట్టు వెల్లడించారు.

# చేతులు, కాళ్లలో నొప్పిగా అనిపిస్తోందా?

ధూమపానం, పొగాకు వాడకం క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా, చేతులు, కాళ్లను తొలగించే అరుదైన వ్యాధికి కూడా దారితీస్తుంది. ఈ వ్యాధిని బుర్గర్ వ్యాధి అని అంటారు. దీనిని థ్రోంబోఆంజియిటిస్ ఒబ్లిటెరాన్స్ అని, ఇది చాలా అరుదుగా వచ్చే వ్యాధి. ఇది ప్రధానంగా చేతులు, కాళ్ళలోని చిన్న, మధ్యస్థ రక్తనాళాలను ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ వ్యాధి లక్షణాలు, ప్రమాద కారకాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం! బుర్గర్ వ్యాధి ఎందుకు వస్తుంది? : బుర్గర్ వ్యాధికి కచ్చితమైన కారణం ఇంకా తెలియదని నిపుణులు చెబుతున్నారు. అయితే సిగరెట్లు, బీడీలు, గుట్కా అలవాటు ఉన్నవారికి ఈ వ్యాధి ఎక్కువ వస్తుందని పలు పరిశోధనలో తేలింది. పొగాకులోని విష రసాయనాలు రక్తనాళాలలో మంటను, రక్తం గడ్డకట్టడాన్ని ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా రక్తనాళాల గోడలను బలహీనపరుస్తాయని, దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్త ప్రవాహాన్ని తగ్గిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి చేతులు, కాళ్లలో తీవ్రమైన నొప్పితో ప్రారంభమవుతుందని తెలిపారు. ముఖ్యంగా విశ్రాంతి తీసుకున్నప్పుడు లేదా నిద్రపోతున్నప్పుడు ఈ నొప్పి పెరుగుతుందని చెబుతున్నారు. దీని లక్షణాలు క్రమంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

నొప్పి : చేతులు, కాళ్ళలో, ముఖ్యంగా వేళ్లు, కాలి వేళ్లులో తీవ్రమైన నొప్పి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నడిచినప్పుడు తొడల్లో నొప్పి, పడుకున్నప్పుడు నొప్పి ఎక్కువగా ఉండవచ్చని పేర్కొన్నారు.

చర్మం రంగు మారడం: చలి తగిలినప్పుడు వేళ్లు, కాలి వేళ్లు పాలిపోయినట్లు, నీలం లేదా ఎరుపు రంగులోకి మారవచ్చని నిపుణులు చెబుతున్నారు.

తిమ్మిర్లు, జలదరింపు : రక్త ప్రవాహం తగ్గడం వల్ల తిమ్మిర్లు, జలదరింపు అనుభూతులు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

పుండ్లు, గ్యాంగ్రీన్ : రక్త సరఫరా తీవ్రంగా తగ్గిపోతే వేళ్లు, కాలి వేళ్లుపై బాధాకరమైన పుండ్లు ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి నయం కాకుండా, గ్యాంగ్రీన్‌గా మారవచ్చని, కణజాలం నల్లగా మారి, దుర్వాసన వస్తుందని వివరించారు.

పల్స్ బలహీనపడటం లేదా లేకపోవడం : ప్రభావితమైన అవయవాలలో పల్స్ బలహీనంగా ఉండవచ్చని లేదా అసలు పల్స్ పట్టుకోలేకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సిగరెట్లు తాగడం, పొగాకు నమలడం లేదా గంజాయి వాడటం సొంత సిగరెట్లు తయారు చేసుకోవడం

**20 నుంచి 45** సంవత్సరాల వయస్సు

అరుదైన సమస్యలు : స్ట్రోక్, గుండెపోటు, మెదడుకు రక్త ప్రవాహం తాత్కాలికంగా నిలిచిపోవడం,

కాలి వేళ్లు లేదా వేళ్లను తొలగించడం, ప్రేగులలోని రక్త నాళాలతో సమస్యలు

నాడీ వ్యవస్థతో సమస్యలు

బుర్గర్ వ్యాధికి చికిత్స ఏమిటి? : బుర్గర్ వ్యాధికి శాశ్వత నివారణ లేదని, కానీ లక్షణాలను నియంత్రించడానికి, వ్యాధి తీవ్రతను తగ్గించడానికి చికిత్స అందుబాటులో ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పొగాకు వాడకాన్ని పూర్తిగా మానేయడం ద్వారా వ్యాధి తీవ్రతను నివారించవచ్చు లేదా తగ్గించవచ్చని పేర్కొన్నారు. వీటితో పాటు రక్త ప్రవాహాలను మెరుగుపరచడం, రక్తం గడ్డకట్టడాన్ని కరిగించడం లక్ష్యంగా మందులు వినియోగించవచ్చని పేర్కొన్నారు.

నివారణ : ధూమపానం మానేయడం : బర్గర్స్ వ్యాధిని నివారించడానికి, చికిత్స చేయడానికి, పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం మానేయడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. బుర్గర్ వ్యాధికి చికిత్స లేనప్పటికీ, నిర్వహణకు మూలస్తంభం ధూమపానం మానేయడమని చీఫ్‌ఆశీఖుశ్రీ నాఆఎత్ఖుతీఎ శీట వీవసఆఎఆఅవ అధ్యయనంలో పేర్కొంది.

శారీరక వ్యాయామం : క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

వేడి వాతావరణంలో ఉండటం : చల్లని వాతావరణంలో చేతులు, కాళ్లను వెచ్చగా ఉంచుకోవడం ముఖ్యం.

